ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 ... Redg. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ · గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-25
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర)

వి నూత్న స్టోరు
రేమండ్, మోడిల్లా
నిట్టింగ్‌వూల్‌లో
కొత్త సరుకులు వచ్చాయి
DAYAL'S TILAK ROAD HYDERABAD
తిలక్‌రోడ్ ఆబిడ్స్ క్రాస్‌రోడ్ హైదరాబాద్ ఫోన్: 45978
(Khan & Sons)

సంపుటి 11 : సంచిక 311 * సికింద్రాబాద్ 19—8—1971 గురువారం * 4 పేజీలు : 13 పైసలు

ఒకేరీతిలో అన్ని జిల్లాలూ అభివృద్ధిచెందేటట్టుగా ప్రణాళికా కార్యక్రమాలు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన: వెనుకబడినప్రాంతాల పరిశ్రమలకు సహాయం లభించగలదని వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 18

రాష్ట్రంలోని అన్ని జిల్లాలను క్రమబద్ధంగా ఏకరీతిగా అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం జిల్లా పథకాలను సిద్ధం చేయిస్తున్నదని నేడు రాష్ట్ర విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

ఇప్పటికే జిల్లా జిల్లాల పథకాలను సమగ్రపరచడం జరిగినదని మిగతా జిల్లాల పథకాలను నిర్ణయించే పరిధి త్వరలో పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

తొలుత అల్లి మహానంది బి నిరంజన్‌రావు వెనుకబడిన ప్రాంతాల సమస్యపై రాష్ట్రంలోని ప్రధానమైన తేలాలను పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలుగా పరిగణించి కమిటీ గుర్తించినదని అన్నారు.

పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలుగా గుర్తించడానికై ఈ దిగువ అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

ఆయా జిల్లాలలో తలసరి ఉత్పత్తి అయ్యే అహార ధాన్యాలు, వాణిజ్య పంటలు, జనాభాలో వ్యవసాయ కూలీల నిష్పత్తి; తలసరి పారిశ్రామిక ఉత్పత్తి లక్ష జనాభాకు ఫ్యాక్టరీ ఉద్యోగులు ఎలా ఎంత ఉన్నారు లక్ష జనాభా నివసించే ప్రాంతంలో ప్రభుత్వ రోడ్ హెడ్డు

పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలలో వర్షపాతం పెరుగుదలకు పూనుకోవడానికై విద్యుచ్ఛక్తి లభ్యత రేట్లకు సరఫరా జరిపారా అని ఒ గోవిందరాజులు ప్రశ్నించారు.

రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా వర్షపు రాక వర్షశాతలకు మొదటి ఐదు సంవత్సరాలకాలానికి కొరత రాకుండా ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారు

శ్రీమతి ఎ ఈశ్వరీబాయి (రిపబ్లికన్) వేసిన పరిశ్రమ ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడం కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అలు పరిశ్రమలు ప్రోత్సహించడానికి తోడ్పడవలసిన దిగా జిల్లాకలెక్టరుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినదని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చే పరిశ్రమలు అన్ని ప్రాంతాలకు పంచడం రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని తెలిపారు

1947 నుండి శిస్తు చెల్లించని గ్రామం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 18

నెల్లూరుజిల్లా సూలూరుపేట తాలూకా మూతకమూడి గ్రామం ప్రజలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అంటే 1947 నుండి శిస్తు చెల్లించడంలేదు ఈ గ్రామం నాలుగు 1900 ఎకరాల విస్తీర్ణం 750 ఎకరాలు ఇప్పుడు గ్రామీణులందరూ తమ తెలిసామంటే నర్వేదికారులు లేదని రెవిన్యూ అధికార్లు శిస్తును స్వీకరించడంలేదు

అధికార కాంగ్రెసు నాయకుడు శ్రీ కటారు మునిస్వామి నేడీ విషయాన్ని విధానసభలో ప్రకటిస్తూ రెవిన్యూ అధికార్లు లేనందువల్ల గ్రామీణులు ఇబ్బందులనుండి అప్పులు తీసుకోనలేక పోతున్నారని తెలిపారు

రెవిన్యూమంత్రి శ్రీ పి ఓమ్మారెడ్డి సమాధానం చెపుతూ అలా అయితే అప్పులేకున్నా వారు పోయిగా ఉండి ఉండాలే అని అన్నారు మొదటినుండి శిస్తు బకాయిలను చెలించడానికి గ్రామస్థులు సిద్ధంగా ఉన్నారు కనుక ఈ విషయాన్ని పరిశీలిస్తానని ఆయన హామీ ఇచ్చారు

మన సరిహద్దులకు ఒమెగా శాంతి బృందం తరలింపు

బంగ్లాదేశ్‌లోని పాక్ సైనికుల చర్య

కలకత్తా ఆగస్టు 18 (పిటిఐ)

మానవతా దృక్పథంతో సహాయం అందజేసేందుకు వీలుగా అవసరం లేకుండా ఎక్కడ ప్రజా పోలీసుకు ఉన్నదో ప్రకటించిన విధ్వంసాలు బంగ్లాదేశ్‌లో ఏర్పడినప్పుడు అంతర్జాతీయ ఒమెగా శాంతి బృందాన్ని పాక్ సైనికులు నేడు విధ్వంసం మన సరిహద్దులకు తన్నివేసారు

గన్నవరపు వాడు ఎక్కడికక్కడ దాటి బంగ్లాదేశ్‌లో ఏర్పడిన సరిగా ఆ ప్రతిపురికి బలగం పాక్ సైనికులు నేడు విధ్వంసాలు లేకుండా ఆ ప్రాంతం ఉన్నది

ఫ్రాన్స్‌తో సంబంధాల రద్దుకు పేరు హెచ్చరిక

లిమా ఆగస్టు 18 (రాయిటర్)

దక్షిణ అమెరికాలో ఉన్నత్రి పరిణామాలు స్థాన్ని చక్కబడేలా దౌత్యసంబంధాలు ఆగతంపులు చేసుకోవడాని వస్తుంది ఫ్రెంచి ప్రభుత్వాన్ని పెరు హెచ్చరించినది

క్రిస్మస్‌కల్లా వియత్నామ్‌లోని సేనల ఉపసంహరణ

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధానుల ప్రకటన

కాన్బెరా ఆగస్టు 18 పిటి

ఈ సంవత్సరం ఆఖరికి వియత్నామ్ నుండి బలగాలను తమ సైనికులను ఉపసంహరించుకోగలమని ఆస్ట్రేలియా న్యూజిలాండ్ ప్రధానులు ప్రకటించారు

ఈ విషయంలో ఉన్న తమ సైనికులలో అధికభాగాన్ని క్రిస్మస్‌కల్లా ఉపసంహరించుకోగలమని ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటించారు

ఈ సంవత్సరం ఆఖరికల్లా తమ సైనికులను ఉపసంహరించుకోగలమని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటించారు

హెలికాప్టర్ ప్రేలి 38 మంది అమెరికన్ సైనికుల మృతి

పిటిఐ (బ్రిటిష్ న్యూస్)
ఆగస్టు 18 (రాయిటర్)

అమెరికా సైనిక హెలికాప్టర్ నేడు ఉదయం వేరేయైన హెలికాప్టర్ బాంబిల్ ప్రయాణం తన్నున్న 38 మంది అమెరికన్ సైనికులు మృతి చెందారు

బంగ్లాదేశ్ ప్రజలకు సర్వవిధ సహకారం

పరిగణన విషయాన్నికూడా పరిశీలించాలని కోరుతూ విధానసభ తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 18

భారత పౌరులందరు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికు అండగా నిలచి, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని ఇదివరకెంగా గుర్తించడంతో సహా అన్ని అవసరచర్యలు చేపట్టాలని రాష్ట్ర శాసనసభ నేడొక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

రాష్ట్ర విద్యుత్ శాఖ శ్రీ వి వి నరసింహారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది

బంగ్లాదేశ్ కి పాక్ మిలిటరీ రవాణా నిమిత్తం పాక్ ప్రభుత్వం రహస్యంగా అన్యాయమైన పద్ధతులలో విమానాలు ఇచ్చింది వయస్సుమీదున్న నేడు రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ కేక్ మహబూబ్ రహమాన్ విధుల్లకు పాకిస్తాన్ పై ఖతిడి తేలాలని, బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారానికై కృషి చేయాలని విజ్ఞప్తి చేసిన తీర్మానాన్ని ఆమోదించింది

నేడు శాసనసభలో బంగ్లాదేశ్ సమస్యపై నాలుగుగంటల పాటు జరిగినచర్చలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి విపక్ష నాయకులు పాలాని బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికి తమ హృదయపూర్వకమైన మద్దతును ప్రకటించారు

ప్రతిపక్షనాయకుడు వెంటనే బంగ్లాదేశ్‌ను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తమ విధానమే మాటాడుతూ కేంద్ర ప్రభుత్వంతో బంగ్లాదేశ్‌ను గుర్తించడం విషయంలో వ్యక్తిగత చొరవతీసుకోలేదనీ అయితే దానికి అనుకూలమైన సమయం కోసం మాత్రమే ఎదురు చూస్తున్నదనీ, అందువల్ల తమ విధానాన్ని తాము తమ పార్టీ వారు తీర్మానంలో పేర్కొనడం తగదనీ అన్నారు.

చర్చలో పాల్గొన్న సభ్యులందరూ పాకిస్తాన్‌కు అమెరికా దైనాలు ఆయుధ సహాయం చేయటాన్ని నిరసించారు

ఈ విషయంపై అమెరికా ప్రభుత్వాన్ని తమ ఆగ్రహాన్ని తెలియజేయాలని కోరుతూ ఒక తీర్మానం చేయాలని కోరుతూ సభ్యులు దేనికి సూచనకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అంగీకరించలేదు అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన అంశం కాబట్టి ఆయన సభకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టిన భారత-రష్యా ఒప్పందం పై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లక్ష్యసిద్ధాంతాలను సూచిస్తున్నదని అన్నారు

ఉపసభాపతి సభ్యుడు శ్రీ అన్నదాత

మాధవరావు మాట్లాడుతూ బంగ్లాదేశ్ శరణార్థులను వెనక్కుపంపడం మన మంచిభాగంలో పరిష్కారం చేసేస్తున్న పాకిస్థాన్ పాలకులను గూర్చి కేంద్రం అప్రమత్తంగా వ్యవహరించాలనీ, శరణార్థులకు సరిహద్దు ప్రాంతాలలోనే వసతి కల్పించాలి గాని ఇతర ప్రాంతాలకు పంపరాదనీ రాష్ట్రంలో బంగ్లా శరణార్థులకు వసతి కల్పించడం సాధ్యపడదని వారని అన్నారు

తూర్పు బెంగాలులోని కొనసాగుతున్న పోరాటాలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవలసిన ఒక యాక్షన్‌ప్లాన్ రూపొందించి శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

హాంకాంగ్‌లోని పాక్ కమిషనర్ పాక్‌తో తెగతెంపులు

హాంకాంగ్ ఆగస్టు 18 (రాయిటర్)

హాంకాంగ్‌లోని పాకిస్థాన్ అత్యున్నత వాణిజ్య కమిషనర్ శ్రీ మొహియుద్దీన్ అహ్మద్ నేడొక వ్యక్తిగత ప్రకటనలో పాకిస్థాన్ ప్రభుత్వం తీరుతో తెగతెంపులు చేసుకుంటున్నట్టు తూర్పు బెంగాలులో సామూహిక హత్యాకాండ నిర్వహించడమే దానికి గల కారణం తాను పాక్ ప్రభుత్వ అధికారంనుండి వైదొలగి బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించదలచానని తెలియజేశారు

చైనా సుగుర్రిచాలకు ఒరాన్ నిర్బంధం

బీజింగ్ ఆగస్టు 18

చైనాను గుర్రిచాలకు ఇరాన్ నిర్బంధించినట్టు ప్రభుత్వంలోని అత్యున్నత వర్గాలవారు తెలియజేసారు.

జీపు ప్రమాదంలో పద్నాలుగుమంది మృతి

చిత్తూరు జిల్లాలో దుర్ఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 18

చిత్తూరు జిల్లా కె.వి. నరసాపురం నిన్న జరిగిన ఒక జీపు ప్రమాదంలో ఒక శిశువుతోసహా పదిహేనుమంది మరణించినట్టు సంగతి గాయపడినట్టు సమాచారం అందిన అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది

గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేర్చారు. అయితే వారిలో ఒకరి స్థితి ప్రమాదకరంగా ఉంది.

జీపు ప్రమాదానికి సరిగ్గా అయినవారంతా గిరిపాదిశాలకులు

ఈ విషయంలో పోలీసులు ఒక కేసు నమోదు చేశారు.

ఒరిస్సాలో కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికకు సంజీవయ్యకు అధికారం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఒరిస్సా ఆంధ్ర ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అధ్యక్షులను నిర్ణయించడానికి గాను అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్యకు కేంద్ర పార్టీమెంటరీ బోర్డు అధికార మిచ్చినది.

1972 లో ఎన్నికలు జరుగవలసిన రాష్ట్రాలలో ఎన్నికలు అంతకన్నా ముందుగా జరపాలి అనే విషయాన్ని గూర్చి ముఖ్యమంత్రులతో కేంద్ర నాయకులు సంప్రతించాలని కూడా నిర్ణయించారు.

బంగ్లా శరణార్థులకై మరో కోటి డాలర్లు అమెరికా సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు.ఎన్ ఐ)

భారతదేశంలోని బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం మరో కోటి డాలర్లు (ఏడు స్వరకోటి రూపాయలు) ఐక్యరాజ్యసమితి ప్రత్యేక కమిషనర్ ద్వారా అమెరికా అందజేసేందుకు తన రాయబారి కెన్నెత్ కీటింగ్ నేడు ప్రకటించారు

శరణార్థులకై మరుగు నిర్మించడానికి ప్రత్యేక సహాయానికి ఈ నిధులు వినియోగిస్తారు 241 వైద్య బృందాలను ఏర్పాటు చేస్తారు

కంట్రోలు ధరలకు ఎరువుల సరఫరాకై విధానసభలో విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 18

ఎరువుల తదితర వ్యవసాయ అవసరాలను సమాన్యరీతిలోనూ కంట్రోలు ధరలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని సి పి ఎం. సభ్యుడు శ్రీ కె రామిరెడ్డి నేడు విధాన సభలో విజ్ఞప్తి చేశారు

వ్యవసాయం 8,28,06 [illegible] మత్స్య శాఖ 1 23 64 800 [illegible] పశుసంవర్ధక శాఖ 5 61,61 000; వ్యవసాయ పరిశోధన పథకాలకు పెట్టుబడులు 2 [illegible]; అటవీశాఖ 4 86 61,000; అదనపు ఆహారోత్పత్తికి సంబంధించిన పథకాలకు పెట్టుబడి 8,50,000 రూపాయల ఉమ్మడి పద్దులపై చర్చను శ్రీ ఈశ్వరరెడ్డి ప్రారంభించారు

ప్రభుత్వం సమకూర్చుతున్న ఆర్థిక సహాయం కేవలం భూస్వాములకే చెందుతున్నదని. పేర్కొంటూ రాయలసీమలో క్రమసంవర్తన పద్ధతులు ప్రభుత్వపరిధిలో నాలుగోవంతు పరభూమి కొనుగోలు పనులు చేయాలని అయన సూచించారు

శ్రీ వి. వెంకటరావు (స్వ) పంటలు, పశువుల బీమా పద్ధతి త్వరగా ప్రవేశపెట్టి సకాలంలో పరిహారం సరఫరా చేయాలన్నారు

శ్రీ పి. లక్ష్మణరావు (అ కాం) కూలి పనుల పీడన పన్ను విధ్వంసం న్యాయం కాదన్నారు

శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ ఎం. నారాయణ, శ్రీ పుల సుబ్బయ్య, శ్రీ వి పెద్దయ్య, శ్రీ కె వాసిరెడ్డి, శ్రీ కె నిరంజనరావు, శ్రీ దత్తవీలి, శ్రీ మహానంది కూడా మాట్లాడారు.

శ్రీ జి సూర్యనారాయణ మాట్లాడుతూ దానికి లిఖితపరిచి శ్రీ ఎం ఎదుపేషాన్ (టి వి ఎస్) కోరగా కోరిన పరిష్కారం కోరగా లేనందున గమనార్థమని పేర్కొన్న శ్రీ జి వెంకటరెడ్డి సమర్థించారు రేపు ఉదయం 8-3 కు బాయిదా వేశారు

ఇండియాపై యుద్ధం ప్రమాదకరమని పాకిస్తాన్‌కు సోవియట్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

భారతదేశంతో యుద్ధానికి తలపడితే పర్యవసిస్తున్న తీవ్ర పరిణామాలనుగురించి సోవియట్ యూనియన్ పాకిస్తాన్‌ను హెచ్చరించింది.

ఇస్లామాబాద్‌లోని కొత్త సోవియట్ రాయబారి ఎ ఎర్రోనోవ్ నిన్న పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్‌కు అందజేసిన లేఖలో యీ హెచ్చరిక ఉన్నట్టు తెలుస్తున్నది

ఈ సందేశంలో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ తరచుగా చేస్తున్న యుద్ధపు బెదిరింపులకు సోవియట్ యూనియన్ తీవ్ర ఆక్షేపణను తెలిపినదని భారత ఉపఖండంలో యుద్ధాన్ని నృష్టించితే అది పాకిస్తాన్ ఆత్మ విధ్వంసనకరంగా పరిణమించడం తథ్యమని హెచ్చరించినదని దౌత్యవర్గాలు విశ్వసించుతున్నాయి

బంగ్లాబంధు షేక్ ముజిబుర్ రహమాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం రహస్యంగా విచారిస్తుంటాన్ని సోవియట్ యూనియన్ ఈ సందేశంలో ప్రస్తావించి బంగ్లాదేశ్ సమస్య రాజకీయ పరిష్కారం కొరకై అయనను త్వరగా విడుదల చేయమని కోరినది.

తూర్పుబెంగాలలో వల్చిన పాకిస్తాన్ సైన్యం నిరంతరంగా దారుణాలను ఆచరిస్తూ సాధారణ పరిస్థితి నెలకొన్నదని అంటూ ఉండటం భారతదేశంలోకి నిరంతరంగా శరణార్థులు వస్తుండటాన్ని కూడా ఈ సందేశంలో ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

ఇస్లామాబాద్‌లోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఈ సమాచారం తెలిసినట్టు పేర్కొంటూ భారత ఉపఖండంలో శాంతిలో ఉన్నందువల్ల మీకు ఎన్నెన్నో లాభాలు ఉన్నాయని పేర్కొనడం జరిగినదని తెలియజేస్తున్నారు

అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతినగలదని ఉమ్మడిమార్కెట్ హెచ్చరిక

అమెరికా ఆధ్యక్షుని చర్యల పరిణామాలను ఎదుర్కొనే చర్యలపై చర్చలు

లండన్, ఆగస్టు 18 (ఎ పి)

అమెరికా దిగుమతులపై నిక్సన్ ప్రవేశపెట్టిన సర్చార్జి విధింపువల్ల నుంచాల రాయితీలపై కోపెన్‌హేగ్‌లో జరిగిన చర్చల పరిణామాలు సమ్మకాగలవనీ, అంతర్జాతీయ వాణిజ్యం తగ్గిపోగలదని యూరప్ ఉమ్మడి మార్కెట్ నేడొక్కడ హెచ్చరిక చేసినది

ఉమ్మడి మార్కెట్ నిర్వాహక కమిషన్ నేడు బ్రసెల్ లో 6 గంటలసేపు సమావేశమై నిక్సన్ ప్రకటించిన ఆర్థిక ద్రవ్యవిధాన మార్పులపై చర్చించినది

యూరప్‌లో విదేశీ ద్రవ్య వాణిజ్య మార్కెట్‌లో నేడుకూడా మూసివేయబడినది నిక్సన్ కోరినట్టుగా తమ కరెన్సీ విలువ మార్చబోమని జపాన్ ప్రభుత్వం స్పష్టం చేసినది

పచ్చేవారం పరిదేశాల సమావేశం

వాషింగ్టన్: కమ్యూనిస్టేతర పారిశ్రామిక రాజ్యాలలో ప్రముఖమైన 10 దేశాలు అమెరికా ప్రభుత్వ నిర్ణయాలపై చర్చించేందుకు వచ్చే వారాంతంలో ఇక్కడ సమావేశం కావడానికి అంగీకరించినట్టు తెలుస్తున్నది. ఆర్థిక మంత్రుల స్థాయిలో ఈ సమావేశం జరగుతుంది

మన ఎగుమతులు దెబ్బతినవనే ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

దిగుమతులపై పది శాతం మేర సర్చార్జి విధించాలని నిక్సన్ దేసిన ప్రకటనవల్ల మన ఎగుమతులు పెద్దగా దెబ్బతినవని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు

అమెరికాకు మన దేశంనుండి ఎగుమతి అయ్యే వస్తువులలో అధిక భాగం ఎట్టి సుంకాలు లేనివి. కోటా వికరిం సరఫరా అయ్యేవే కాబట్టి సమారు 80 శాతం ఎగుమతులపై ఆ సర్చార్జి పడదని వారు చెప్పారు ఈ రెండు అంశాలలోకి వచ్చే వస్తువులపై సర్చార్జి పడబోయింది. ఈ విషయాన్ని దౌత్య వర్గాల ద్వారా అమెరికా తెలపినది

మన దేశంనుండి అమెరికాకు ఎగుమతి అయ్యే 1800 కోటి రూపాయల విలువగల వస్తువులలో ఆ రెండు తరగతులకు చెందిన వస్తువుల విలువ 180 కోటి రూపాయలకంటే ఉంటుంది.

నిక్సన్ విధానంవల్ల ఎగుమతులు దెబ్బతినకుండా చూసుకోవడానికి వర్తమాన దేశాల కంటే కొంటగా వ్యవహరించే అవకాశం కలిగివున్నది

కోయంబత్తూరులో అక్రమంగా తయారైన ఆయుధాల స్వాధీనం

కోయంబత్తూరు ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

గతరాత్రి పోలీసులు ఇక్కడ వర్క్‌షాప్‌పై దాడి జరిపి చట్ట విరుద్ధంగా ఉత్పత్తి చేసిన ఆయుధాలను, తుపాకి గుండ్లను స్వాధీనం చేసుకున్నారు

ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

భారత సోవియట్ మైత్రీ ఒప్పందం అమలు

మాస్కో ఆగస్టు 18 (పిటిఐ)

ఢిల్లీలో కిందటివారం భారత సోవియట్ యూనియన్లు కుదుర్చుకున్న శాంతిస్నేహ సహకార ఒప్పందం దృఢీకరణ పత్రాలను ఉభయ దేశాలు నేడు పరస్పరం అందజేసుకొనడంతో ఆ ఒప్పందం అమలులోనికి వచ్చింది

సోవియట్ విదేశాంగ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సోవియట్ ఉపాధ్యక్షులు, ఉప ప్రధాని, ఉప విదేశాంగ మంత్రి కలుపుకొని పలువురు మంత్రులు హాజరయినారు. ఒప్పందం దృఢీకరణ పత్రాలపై సోవియట్ యూనియన్ వైపున ఉప విదేశాంగ మంత్రి కుజ్నెట్సోవ్, భారత రాయబారి డాక్టర్ కె. ఎస్ షెర్వేకర్ సంతకాలు చేశారు

కోయంబత్తూరులో అక్రమంగా తయారైన ఆయుధాల స్వాధీనం

కోయంబత్తూరు ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

గతరాత్రి పోలీసులు ఇక్కడ వర్క్‌షాప్‌పై దాడి జరిపి చట్ట విరుద్ధంగా ఉత్పత్తి చేసిన ఆయుధాలను, తుపాకి గుండ్లను స్వాధీనం చేసుకున్నారు

ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

నగరంలో అల్కహాలు దుర్వినియోగం

దుర్వ్యాప్తి జరిపించడానికి మంత్రి అంగీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 18

కోకో పౌడరును ఉత్పత్తిచేయడానికై నగరంచుట్టుపట్టుల కొన్ని సంస్థలు నరపలాడేసున్న అల్కహాలు ఇతర మాదిపదార్థాలు దుర్వినియోగం అవుతుండటంపై దర్యాప్తు జరిపించడానికి రాష్ట్ర ఆరోగ్య మంత్రి ఇఖబాల్ అలీ అన్వారీ అంగీకరించారు

విధాన సభలో ఒక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కిల్లులో కోకో పౌడర్‌ను పెద్ద పట్టున తయారుచేస్తున్నారనే వార్త నరికాదని అన్నారు

ఎం. మానిక్‌రావు (టి వి ఎస్) పెద పెట్టున కిల్లులో వ్యాపారం కొనసాగుతున్నదని దర్యాప్తుచేయడానికి కమిటీని వేసేవిషయంలో కోరోపారమేమన ఉత్పత్తి చేయడానికై లైసెన్సులను తీసుకున్న సంస్థలు అల్కహాలును ఎలా దుర్వినియోగం చేస్తున్నదీ తాము నిరూపించగలమని అన్నారు

ఈ విషయంపై అధికారవర్గాలు అందిన సమాచారాలలో ఒక సవరణ చేయాలని కోరుతూ మంత్రి సభ్యులు దేనికి సూచనకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అంగీకరించలేదు అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన అంశం కాబట్టి ఆయన సభకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టిన భారత-రష్యా ఒప్పందం పై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లక్ష్యసిద్ధాంతాలను సూచిస్తున్నదని అన్నారు

ఉపసభాపతి సభ్యుడు శ్రీ అన్నదాత

ప్రధాని ఇందిరాగాంధీ త్వరలో పశ్చిమ జర్మనీ ఫ్రాన్స్ సందర్శన

న్యూఢిల్లీ ఆగస్టు 18 (పిటిఐ)

ప్రధాని ఇందిరాగాంధీ ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ-బవేరియా అమెరికా కూడా త్వరలో సందర్శించవచ్చు.

భారత-రష్యా ఒప్పందానికి గురించి చర్చించడానికి సమావేశమైన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో ప్రధాని తన విదేశీ యాత్ర సంకల్పాన్ని ప్రకటించారు.

ప్రధాని విదేశీయాత్ర కార్యక్రమానికి భారత-రష్యా ఒప్పందానికే కాని, బంగ్లాదేశ్ పరిస్థితికే కాని సంబంధంలేదని అక్కడి వర్గాలవారు చెప్పారు.

ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీనుండి అధిక కొన్నిమాసాల క్రితమే ఆ దేశాలు పార్లమెంటు కాంగ్రెస్ సమావేశంలోపలనే అయి తమ అధ్యక్షులపై విదేశాలకు వెళ్ళవచ్చు

జర్మనీ రాయబారి నిక్సన్ అమెరికా ఇటలీ కూడా త్వరలో సందర్శించవచ్చు.

పార్లమెంటు సభ్యులకు రాష్ట్రపతి విందు

బొంబాయి ఆగస్టు 18

ప్రతి భారతీయునిలోను తనకున్యాయం జరుగుతుందనే ఆశారేఖ ఉంటుందనీ అదే అతనిని సమాజాభివృద్ధిలో భాగస్వామిని చేసుకుందని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి అన్నారు

రాష్ట్రపతి గౌరవార్థం పార్లమెంటు సభ్యులకు ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

చైనా, పాకిస్తాన్ రక్షణ ఒడంబడిక కుదిరిన సూచన

లండన్, ఆగస్టు 18 (రాయిటర్)

చైనా, పాకిస్తాన్‌లమధ్య రక్షణ ఒప్పందం కుదిరిన సూచనలున్నట్టు ప్రముఖ దినపత్రిక సండే టెలిగ్రాఫ్ నేడు పేర్కొంటోంది

ఇస్లామాబాద్‌లోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఈ సమాచారం తెలిసినట్టు పేర్కొంటూ భారత ఉపఖండంలో శాంతిలో ఉన్నందువల్ల మీకు ఎన్నెన్నో లాభాలు ఉన్నాయని పేర్కొనడం జరిగినదని తెలియజేస్తున్నారు

ఇస్లామాబాద్‌లోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఈ సమాచారం తెలిసినట్టు పేర్కొంటూ భారత ఉపఖండంలో శాంతిలో ఉన్నందువల్ల మీకు ఎన్నెన్నో లాభాలు ఉన్నాయని పేర్కొనడం జరిగినదని తెలియజేస్తున్నారు

ఇస్లామాబాద్‌లోని విశ్వసనీయ వర్గాల ద్వారా ఈ సమాచారం తెలిసినట్టు పేర్కొంటూ భారత ఉపఖండంలో శాంతిలో ఉన్నందువల్ల మీకు ఎన్నెన్నో లాభాలు ఉన్నాయని పేర్కొనడం జరిగినదని తెలియజేస్తున్నారు

పంచాంగం

గురువారం ఆగస్టు 19

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్నామ సంవత్సర శ్రావణ కృష్ణ దశమీ రాత్రి గం 2.58 నిముల వరకు తదుపరి అమావాస్య. పృష్ఠమి సాయంత్రం గం 6.16 నిముల వరకు తర్వాత ఆశేష వర్జ్యం లేదు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ, స్త్రీకళత్రపనకూ క్రీడారంగ సంబంధ విషయములకూ గృహావసతియందు మార్పులకూ, వ్యాపారసంబంధ విషయములకూ శుభముకాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నము కూ, స్త్రీకళత్రపనకూ, బహిరంగ సభలకూ శుభముకాదు

వ్యాపార రంగములందు అంగారములు సాకులు, క్షీర ధర తగ్గును మానెలు, మానెగింజలు, ప్రతి జనవరా యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

గురువారం, 19 ఆగస్టు 1971

తీవ్రరూపం ధరిస్తున్న పరిస్థితి

రూపాయకు కిలో ముతకబియ్యం రాష్ట్రమంతటా "అవసరమైన చోట్ల" విక్రయించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసున్నట్లు మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు ప్రకటించారు: ప్రభుత్వనిర్ణయం తెలిసిన వెంటనే సామాన్యులందరికీ అప్రయత్నంగా కలిగే మొదటి స్పందన ఆశ:- "హమ్మయ్య". ఫరవాలేదు, ప్రభుత్వం మనల్ని ఆదుకుంటుంది బెంగపడవలసిన పరిస్థితి తొలగిపోతుంది అని అలాంటి దుకాణాలు ఎక్కడున్నాయో ముందుగా తెలుసుకుంటే మంచిదని వెతుకుతారు.

వివరాలను పూర్తిగా సేకరించిన తరువాత మళ్లీ నిరాశ ప్రారంభమవుతుంది;- నిన్న బుధవారంనుండి విక్రయం మొదలవుతుందని ప్రకటించినా; అలాంటి దుకాణాలెక్కడున్నాయో తెలియక బాధపడతారు.

"అవసరమైన చోట్ల"—అంటూ హంసపాదు తగిలించారు:- అవసరాలను తూకం వేసేవారెవరు?- జిల్లాలలో కలెక్టర్లు నిర్ణయిస్తారు:- మొత్తం జిల్లానంతటినీ స్వయంగా తనిఖీ చేయడం ఎటువంటి గొప్ప కలెక్టరుకైనా అసాధ్యంకనుక కలెక్టర్లు రెవెన్యూ డివిజన్ ఆఫీసర్లపైనా, తహసీల్దార్లపైనా ఆధారపడతారు:- వాళ్లు తమ క్రింది స్థాయి ఆఫీసర్ల రిపోర్టుల ప్రకారం సలహా లిస్తారు;- జాప్యం కూడదనీ, వధకంతక్షణం అమలు జరగాలనీ ప్రభుత్వం ఎంత గట్టిగా ఆదేశించినా, ఉద్యోగులకు చొరవ తీసుకుని ముందుకుసాగే అలవాటు లేదు:- "ఫైళ్లు" అనేవరికి అందరికీ భయం;- చొరవతీసుకున్న ఉద్యోగి వదిసారి మంచి పనులు సాధించినా, ఒక్కపొరపాటు చేస్తే చాలు యిరుకులో పడతాడు:- బోలెడు సంజాయిషీ లిచ్చుకోవాలి:- ఏం జరిగినా సరే. బాధ్యత వహించడానికి ముందుకువచ్చేఆఫీసర్లు అక్కడక్కడఅపురూపంగా దొరుకుతారు:- "బ్యూరోక్రసీ" మహిమ అలాంటిది

"కిలో రూపాయి బియ్యాన్ని" విక్రయించే అవసరం ఏయే గ్రామాల్లో పట్టణాలలో ఉందో నిర్ణయించడానికి కొంత బ్యూరోక్రసీ తతంగం నడుస్తుంది:- ఎక్కడికక్కడ స్థానిక రాజకీయ నాయకులు కలగచేసుకుంటారు:- తమప్రాముఖ్యమూ వలుకుబడీ, పెంచుకోవడానికి దొరికిన చక్కని అవకాశాన్ని ఎవరైనా వదులుకుంటారా?

"అవసరమైన చోట్ల"- అనే షరతు బాహ్యదృష్టితో చూస్తే అర్థం కనబడదు:- అవసరం లేని చోటు ఎక్కడుంది?- రాష్ట్రమంతటా, గ్రామం, వట్టం, పేట, బస్తీ, వాడ - సర్వత్రా సిరు పేదలున్నారు:- సామాన్యులున్నారు:- ముతకరకాల బియ్యం కూడా కిలో రూపాయికి ఎక్కడా దొరకవు:- అంచేత అవసరం రాష్ట్రమంతటా ఉంది.

రాష్ట్రమంతటా ప్రతిచోటా, కిలో రూపాయిబియ్యం విక్రయ కేంద్రాలను స్థాపించడం ప్రభుత్వ శక్తికి మించిన వ్యవహారం;- సుమారు 30 వేల గ్రామాలున్నాయి;- 195 తాలూకాలు:- 212 పట్టణాలు:- సరఫరా చేయడం ఎవరితరం?- సేకరించగలిగే నిల్వలననుసరించి పరిమిత సహాయం అందచేస్తారు. కరువు తీవ్ర దశకు వచ్చిన ప్రాంతాలను ముందు ఆదుకోవాలి.

సరే, సరఫరా యంత్రాంగాన్ని నిర్ణయించారా?- నిన్నటి నుండీ విక్రయం ఆరంభమవుతుందన్నారు:- సరుకు రవాణా, విక్రయించే సిబ్బందీ, స్థలాలూ. మొదలైన సన్నాహాలు పూర్తి చేశారా?- ఏర్పాట్లు జరిగినట్లు తోచదు.

అసెంబ్లీలో శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు ఒక ప్రశ్న వేశారు:- సరఫరా యంత్రాంగాన్ని సిద్ధం చేశారా?- వివరాలడిగారు.

ముఖ్యమంత్రిగారు వివరించారు.- సహకార సంఘ ప్రాతిపదికపైన నడిచే విక్రయకేంద్రాలు ఎక్కడెక్కడ సవ్యంగా పని చేస్తున్నాయో, వాటిద్వారా విక్రయం జరుగుతుంది:- అలాగే సజావుగా నడిచే పంచాయితీలద్వారా కూడా అమ్మకానికి ఏర్పాట్లు జరుగుతాయి:- అన్నారు:- 1969 సంవత్సరానికి రాష్ట్రంలో మొత్తం 15,285 పంచాయితీలున్నాయి వాటిలో "సవ్యంగా పని చేస్తున్న"వి ఎన్ని ఉన్నాయో ప్రభుత్వానికి తెలుస్తుంది:- సహకార సంస్థల గణాంకవివరాలు అంత తేలికగా దొరకవు:- వాటి నాడీ నిదానం యింకా కష్టం.

మంత్రిగారి వివరణలు సంతృప్తికరంగాలేవు:- పాలసీ నిర్ణయాన్ని ముందు ప్రకటించారు;- ఏర్పాట్ల పరిశీలన ఆ తరవాత ప్రారంభించినట్లు ధ్వనిస్తున్నది:- లేకపోతే కార్యక్రమాన్ని సమగ్రంగా ప్రకటించేవారు పంచాయితీల సర్పంచ్‌లతో రెవెన్యూ ఉద్యోగుల సంప్రదింపులు రెండుమూడు రోజులక్రితమే ప్రారంభమయాయని వినికిడి.

ప్రభుత్వం ఆలస్యంగా మేల్కొంది:- దారుణమైన కరువు రాబోతున్నదని నెలరోజులక్రితమే జనసామాన్యం గ్రహించింది:- తత్తరులకూ, వారీవ్యవసాయదారులకూ అంతకుముందే తెలుసును:- మొదటి వర్గంవారు ధరలు పెంచేశారు;- రెండవ వర్గంవారు సరుకు దాచేశారు.

ఉత్పత్తిదారులనుండి మిగులు ధాన్యాన్ని సేకరించవలసిందని కలెక్టర్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందట:- మిగులు ధాన్యం ఎక్కడుంది?- చాలా భాగం రాష్ట్రాన్ని విడిచి, వలస వెళ్ళింది:- తక్కినది తెరవెనుక—సరుడి కంట పడకుండా—దాక్కుంది.

ఈ లోగా జంటనగరాలలోనూ పట్టణాలలోనూ సంపన్నులు మార్కెట్లమీద ఎగబడి. విపరీతంగా బియ్యం కొని, నిలవచేసుకుంటున్నారు:- ధనబలంలేని సామాన్యుల, నడిమిబడుగుల - గతి ఏమిటి?- మార్కెట్‌లో "స్టాకు" తరిగిపోతున్నది, రోజురోజుకూ ధర పెరుగుతున్నది.

ఇది ధనిక స్వాముల సమాజం:- అర్భకవర్గాలకు దిక్కు లేదు:- బియ్యంతోపాటు ఆహారపదార్థాల దినుసుల ధరలన్నీ సంఘటిత భావాన్ని ప్రదర్శిస్తున్నాయి;- పప్పు దినుసులు మూడు మెట్లు పైకి గెంతాయి;- పోని. భరించక తప్పదనుకుందాము;- చక్కెర ఖరీదు ఎందుకుహెచ్చిందాలి? వర్తకులను ప్రభుత్వం సంజాయిషీ అడుగుతుందా?- కఠినచర్యలు తీసుకుంటుందా?- చక్కెరనిల్వలు విడుదల కావడం లేదని మిల్లు యజమానులు యిటీవలనే గొడవ చేశారు.- ఇంతలో ఏమొచ్చింది?

పళ్ళగ్రానంలేక పాల ధర హెచ్చింది:- వానలు లేక కూరగాయల ధరలు మండిపోతున్నాయి:- వంటనూనెలను అపురూపమైన ఔషధాల ధరలకు విక్రయిస్తున్నారు.

విజయవాడనుండి వచ్చిన తాజా సమాచారం ప్రకారం, అక్కడి నూవర్ బజారు అధ్వర్యాన పట్టణంలో 22"చౌకబియ్యం" దుకాణాలు తెరిచారట;- ప్రాథమిక సహకార సంఘాలు 4 డిపోలు తెరిచాయట

వాటిలో విక్రయించే బియ్యం మరీ నాసిరకంగా ఉందని బియ్యంకంటె నూకలెక్కువగా ఉన్నాయనీ, ముక్కిపోయిన బియ్యం రంగులో ఉన్నాయనీ కొనుక్కొంటున్న జనం వాపోతున్నారట.

ఎక్కడా చెల్లుబడికాని బియ్యాన్ని యీవిధంగా విక్రయించి, మిల్లర్లకు తోడ్పడే పథకమాయిది?- ఎందుకైనా మంచిది, ఆరోగ్యశాఖ అధికారులచేత తనిఖీ చేయించాలి.

ముక్కిపోయి, తడిసి, రంగు మారిన బియ్యాన్ని "కిలో రూపాయి" పేరిట విక్రయించడం ప్రజారోగ్యానికి మంచిదికాదు. గతిలేదు కనుక అర్భకులు కొంటారు;- అంతటితో ప్రభుత్వ బాధ్యత తీరిపోదు.

కరువు దుర్భరస్థాయిని చేరుకునే సూచనలు కానవస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం ఇకనైనా తీవ్ర చర్యలు తీసుకోవటం తక్షణ కర్తవ్యం;- ధరలు పెంచేవారిని కఠినంగా శిక్షించడానికి శాసనాలు లేవా? జనాన్ని పీడించే వర్తకవ్యాపారుల ప్రాథమిక హక్కును ఉపసంహరించడానికి పాలకవర్గాలవారందరూ మొహమాటపడతారు:- అలాంటిపాలకులు బలహీనవర్గాల ఉన్నతిగురించీ, సామ్యవాదంగురించీ అదేపనిగా నినాదాలు వినిపిస్తుంటారు.

మొత్తం తెలంగాణాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

మెదక్ జిల్లా ప్రజాసమితి తీర్మానం

హైదరాబాద్ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

తెలంగాణా ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణా ప్రజాసమితి మెదక్ జిల్లా శాఖ కార్యకర్తల సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు

ఖమ్మం సవరణ పథకాలు చేపట్టడానికి అవసరమైన నిధులు మంజూరు చేయవలసిందిగా వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చిన్నారెడ్డి అధ్యక్షత వహించారు

హుజూరాబాద్ సమితి గ్రామాలలో కరువు నివారణ చర్యలు

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ ఆగస్టు 18

హుజూరాబాద్ తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోని ఇటీవల ఏర్పాటుచేసిన అధికార అనధికారుల సమావేశానికి రెవిన్యూ అధికారి శ్రీ కె సత్యనారాయణ అధ్యక్షత వహించారు

హుజూరాబాద్ తాలూకాలో అనావృష్టి వలన 75 వేల ఎకరాల తాలీపంటకు తీవ్రనష్టం జరిగిందనీ తహసిల్దార్ శ్రీ కె జనయ్య బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ మోతిరామ్, భీమదేవరపల్లి బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ సర్వింగరావు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఇంజనీర్ శ్రీ టి డి జగేశ్వరరావు, కృతులు తమ ప్రసంగాలలో వివరించారు

సమితి అధ్యక్షుడు శ్రీ పి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సమితి గా మారాలలో మంచినీటి సౌకర్యానికై రిగుబావులు తవ్వించాలనీ, ప్రతిగ్రామానికి ఒక చౌకడిపోను ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరారు

విద్యావంతులలో అలెప్పీకి అగ్రస్థానం

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్ ఐ.)

70 శాతం విద్యావంతులు కలిగిన కేరళలోని అలెప్పీ పట్టణం దేశంలో అధికశాతం విద్యావంతులను కలిగిన పట్టణాలలో ప్రథమ స్థానాన్ని పొందినది

ఉత్తర ప్రదేశ్‌లోని రాంపూర్ పట్టణం దేశంలోకెల్లా అతిస్వల్పశాతం అంటే 81.26 శాతం విద్యావంతులను కలిగి ఉంది

దేశంలో హెచ్చుశాతం విద్యావంతులు కలిగిన ఆరుపట్టణాలలో కేరళలోవలుగు. మిగతా రెండు తమిళనాడులో ఉన్నాయి

రాజమండ్రి పేపరు మిల్లు వ్యవహారం పరిశీలనకు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

రాజమండ్రిలోని ఆంధ్ర పేపరు మిల్లులో ఉత్పత్తి అయ్యే కాగితంలో ఎంతభాగం రాష్ట్రంలో పంపకం చేస్తున్నది ఎంతభాగం మిగతా రాష్ట్రాలకు రవాణా చేస్తున్నదీ తెలుసుకుంటామని నేడు విధానసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి తెలిపారు

రాష్ట్రంలో విపరీతంగా కాగితంకొరత తీవ్రంగా ఉండగా రాజమండ్రి మిల్లులో అయిదారవ్యే కాగితాన్ని బయటికి రవాణా చేస్తున్నారని పలువురు ప్రతిపక్ష సభ్యులు ఫిర్యాదుచేసిన మీదట ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

నోటుబుకులరరలు విపరీతంగా పెరిగిపోయినందున విద్యార్థుల ఇబ్బందులు పెరిగిపోతాయని సోషలిస్టు సభ్యుడు శ్రీ నిరంజన్ ఈ మిల్లు ఉత్పత్తి చేసే కాగితాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయకుండా గట్టి చర్యలను తీసుకోవాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

స్థానిక వ్యాపారస్తులు ఈ మిల్లు ఏజన్సీని తీసుకుంటామని ముందుకు వచ్చిన వారికి ఇవ్వకి బయటివారిని రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో ఏజెంట్లుగా నియమించారని గుంటూరులో ఈ మిల్లు ఏజెన్సీని తొంబాయిలోని ఒక వ్యాపారునికి ఇచ్చారని ఇటీవలతెలిసి వింటనే నిరోధించాలని ఒక సభ్యుడు కోరారు

రాజమండ్రి పేపరు మిల్లును మూడు రాష్ట్ర ప్రభుత్వాల అధికారులుకల పేనే బోర్డు నిర్వహించుతున్నదని తాము ఈ మిలుకు సంబంధించిన వ్యవహారాలన్నింటిని పరిశీలించగలమని ముఖ్యమంత్రి అన్నారు

ప్రభుత్వ ప్రత్యేక యాజమాన్యంలో ఉన్నప్పుడు ఈ మిల్లు ఉత్పత్తి చేసే కాగితాన్ని నేరుగా వినియోగదారులకు విక్రయించేశారని కొన్ని సందర్భాలలో కమిషన్‌కూడా ఇచ్చేశారని ఇప్పుడు వివిధ రాష్ట్రాలకు నియమించిన సోల్ ఏజెంట్ల ద్వారా కాగితాన్ని అమ్మించుతున్నారని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి జి శివయ్య (కమ్యూ) వేసిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

ఈ మిల్లు ఓపెన్ మార్కెట్‌లో కాగితాన్ని విక్రయించరదమేకాక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టెక్స్‌టబుక్ ప్రెస్ తెలుగు అకాడమీ కాగితం అవసరాలను పూరిస్తున్నదని ఆయన అన్నారు

ఈ మిల్లు ఉత్పత్తి చేసే కాగితాన్ని బాలాపగకు బొంబాయి మార్కెట్‌కు పంపిస్తే రాష్ట్రంలో నిరీక్షణగోలు దారకు లేకుండా చేస్తున్నారని డాక్టర్ టి ఎస్ మూర్తి అన్నారు

ఈ మిల్లు ప్రస్తుత ఉత్పత్తి శక్తి 150 టన్నులని రాష్ట్ర పరిశ్రమలశాఖకి ఈ పరిశీలనలో 26.4 శాతం సాధారణ షేర్లు 50 శాతం ప్రిఫరెన్షియల్ షేర్లు ఉన్నాయని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పూర్తి సమాధానం (కమ్యూ) వేసిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు

చౌకడిపోల ఏర్పాటుకు హుస్నాబాద్ సమితి తీర్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్ ఆగస్టు 18

హుస్నాబాద్ పంచాయతి సమితికి చెందిన ఏడవస్థాయి సంఘ సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ టి రామభూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది

జిల్లాలోని కరువు పరిస్థితులు సమీక్షించిన తర్వాత సమితి ప్రాంతంలోని మంచిపిటి బావులలో లోతు తవ్వకపు పనులు ప్రారంభించడానికి నిధులు విడుదల చేయాలనీ చౌకడిపోలు నెలకొల్పాలనీ చిన్నతరహా నీటిపారుదల పథకాలు, రహదార్లు నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనీ తీర్మానం ఆమోదించారు

జిబ్లక్‌పల్లిలో పంచశాల భవన నిర్మాణోత్సవం

రామన్నపేట ఆగస్టు 18

నల్లగొండజిల్లా రామన్నపేట వద్దగల సమితిలోనిదైన జిబ్లక్‌పల్లి గ్రామంలో ఇటీవల 6వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఒక గదిపాఠశాల భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ ఎ అనంతరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసరాజు పంచశీలబాగ బాక్ అభివృద్ధి అధికారి శ్రీ ఎమ్ ఎ రషీద్ ఖాన్ సమావేశంలో పాల్గొన్నారు

గ్రామసేవకుడు శ్రీ నారాయణరెడ్డి వందన సమర్పణ చేశారు

సింగరేణి కాలరీస్ సమస్త సిబ్బంది సమ్మె విరమణ

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం ఆగస్టు 18

బెల్లంపల్లి, మందమర్రి, కొత్తగూడెం ఎల్లందు డివిజన్లకు చెందిన సింగరేణి కాలరీస్ గుమస్తా సిబ్బంది సమ్మె విరమించారు. కేంద్ర ప్రభుత్వ, లీఫ్ లేబర్ కమిషనర్ తోళ్యం ఫలితంగా సమ్మె విరమించారు

బెల్లంపల్లి, మందమర్రి డివిజన్లలోసమ్మె పాటించిన 58 రోజులైనది. కొత్తగూడెం, ఎల్లందు డివిజన్లలో 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు

నాలుగు ఇంక్రిమెంట్లు పంపూరు చేయాలన్న కోర్కె గురించి ఏర్పడ్డ వివాదాన్ని ప్రభుత్వ నిరయానికి వదలివేసామని లీఫ్ లేబర్ కమీషనరు సిబ్బందినంఘ నాయకులకు హామీ ఇచ్చారు

క్రీడాభూమి

క్రాస్‌కంట్రీ పరుగు పోటీలు 29న ప్రారంభం

హైదరాబాద్ ఆగస్టు 18

క్రాస్‌కంట్రీ పరుగులు యీ నెల 29వ తేదీ నుండి ఇక్కడ ప్రారంభమౌతాయని నేడు ప్రకటించారు

పశ్చిమ బెంగాల్ రిట్లీ వంటివారు, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ హరియానా ఆంధ్రప్రదేశ్ పోలీసు అంతి తపాలాశాఖ జట్లు రైల్వేజట్టు, రక్షణ దళాల జట్టు యీ జాతీయ పోటీలలో పాల్గొంటున్నారు

* * *

మెక్సికో ఫుట్‌బాల్ పోటీలలో జపాన్‌పై ఇండియా ఓటమి

కొలాంపూర్ ఆగస్టు 18

మెక్సికో ఫుట్‌బాల్ పోటీలలో నేడు జపాన్ - ఇండియా జట్టుమధ్య జరిగిన పోటీలో భారత జట్టు ఒక గోలు తేడాతో ఓడిపోయినది

12 దేశాలు పాల్గొంటున్న ఈ పోటీలో భారత దేశం పదవ స్థానంలో ఉన్నది

* * *

మూడవ క్రికెట్ టెస్టు నేడు పారంభం

లండన్ ఆగస్టు 18 (రాయిటర్)

భారత-ఇంగ్లాండ్ జట్టుమధ్య మూడవ తుది క్రికెట్ టెస్టు రేపు ఇక్కడ ప్రారంభమౌతుంది.

ఆహారధాన్యాలఉత్పత్తి 10 కోట్ల 78 లక్షల టన్నులకు పెరుగుదల

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

మన దేశంలో తొలిమారుగా బియ్యం గోధుమ, జొన్నలు మొక్కజొన్న, రాగుల ఉత్పత్తి గడచిన సంవత్సరాల కన్నా అధిగమించినది 1970-71 సంవత్సరంలో ఆహార ధాన్యాలు పప్పుధాన్యాల ఉత్పత్తి 10 కోటల 78 లక్షల 10 వేల టన్నులకు చేరుకున్నది

ఆహార ధాన్యాల ఉత్పత్తి పరుగునగడం కొత్తస్థాయిలకు అందుకొనడం ఇది రెండవసారి. 1973-74 సంవత్సరానికి నిరయించిన ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాలను ఇంకా ముందుగానే అందుకొనగల అవకాశాలు కానిస్తున్నాయి

సమీక్షా కాలంలో 2 కోట్ల 22 లక్షల టన్నుల గోధుమ ఉత్పత్తి అయినది బియ్యం ఉత్పత్తి 27 శాతం పెరిగినది జొన్నలు కలుగిన ప్రజాళికాకాలాన్ని మించి పదిలక్షల టన్నుల (80 లక్షల పన్నులు) అధికంగా పండినవి 1970-71 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1969-70 సంవత్సరం కన్నా 8 శాతం 10 వేల టన్నులు అనగా 6.4 శాతం అధికమైనదని సూచిస్తున్నది:

ఇటీవల వరదలవల్ల 225 కోట్ల ఆస్తినష్టం

వివిధ రాష్ట్రాల నుండి కేంద్రానికి అందిన నివేదికల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు.ఎన్ ఐ

వర్షమాన సంవత్సరంలో వరదలవల్ల మొత్తం 225 కోట్ల మేరకు ఎంటలు అస్తులు నష్టమైనట్లు రాష్ట్రాలనుండి కేంద్రానికి అందిన నివేదికల తెలియజేశాయి.

దీనిలో 177 కోట్ల మేరకు నష్టం బీహార్‌లోనే కలిగింది

114 కోట్ల మేరకు మొత్తం దేశంలో నష్టంగా ఒక్క బీహార్‌లోనే 140 కోట్ల మేరకు వంటలు నష్టమైనట్లు తెలుస్తోంది

బీహార్‌లో వరదలవల్లకలిగిన నష్టాన్ని అంచనా వేయటానికై వచ్చిన కేంద్ర అధికారుల దళం పరిశీలన రోజులలోగా తాకికి నివేదికను సమర్పిస్తారు

బంగ్లా శరణార్థులకు ఆస్ట్రేలియా అదనపు సహాయం

కాన్‌బెర్రా, ఆగస్టు 18 (రాయిటర్)

భారతదేశంలోని బంగ్లా శరణార్థుల సహాయార్థం ఐదులక్షల డాలర్లు (42 లక్షల రూపాయల విలువచేసే బియ్యం అందజేయడానికి ఆస్ట్రేలియా నేడు తన సంసిద్ధతను వెలిబుచ్చింది

బంగ్లాదేశ్ షేక్ ముజిబుర్ రహమాన్‌పై సైనికవిచారణ జరిపినన్ని పాశవికచర్యలపట్ల కూడా ఆస్ట్రేలియా ఆందోళన చెందినట్లు విదేశాంగమంత్రి నైగెల్ బోవెన్ చెప్పారు

కేరళలో కొత్తసోషలిస్టు లెజిస్లేచర్ పార్టీ ఏర్పాటుకు నిర్ణయం

త్రివేండ్రం ఆగస్టు 18 (పి టి ఐ)

కేరళ అసెంబ్లీలోని ఎస్ ఎస్ పి ఐ ఎస్ పి. సభ్యుల సంయుక్త సమావేశం నిన్న రాత్రి ఇక్కడ జరిగింది

ఎస్ ఎస్ పి లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కె.శివరామభారతి అధ్యక్షతన కొత్త సోషలిస్టు లెజిస్లేచర్ పార్టీ ఏర్పాటుకై ఒక తీర్మానం ఆమోదించారు

జాతీయ స్థాయిలో ఎస్ ఎస్ పి; పి ఎస్ పి; కు ఎస్. పి లు విలీనంతో సోషలిస్టు పార్టీ ఏర్పాటయి నందున ఈ నిర్ణయం గ్రహించామన్నారు.

ప్రస్తుతం కేరళ అసెంబ్లీలో ఎస్ ఎస్ పి కి ఆరు ఐ ఎస్ పి కి మూడు స్థానాలున్నాయి.

దేశంలో 10కోట్లమందికి గృహవసతి లేనిస్థితి

చండీగఢ్ ఆగస్టు 18 (యు.ఎస్ ఐ;పి టి ఐ)

దేశంలో గ్రామీణ ప్రాంతంలో ఎనిమిది కోట్ల మందికి, పట్టణ ప్రాంతంలో కోటి 80 లక్షల మందికి గృహవసతి లేదని కేంద్ర గృహవసతి కల్పనశాఖ సహాయ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ తెలిపారు

ఆయన నిన్న ఇక్కడ పత్రికా వారితో మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో గృహవసతిలేని వారి సంఖ్య సంవత్సరానికి పది లక్షల వంతున పెరుగుతున్నదని అన్నారు.

గృహనిర్మాణ పథకాలను ప్రత్యేకపెట్టవలసిందిగా కేంద్రం, రాష్ట్ర పభుత్వాలను కోరదమేకాకుండా వాటికోసం అవసర సహాయాన్ని అందజేయడానికికూడా సిద్ధంగాఉన్నట్టు హామీ ఇచ్చినదనిఆయన వివరించారు

ఢిల్లీలో సంవత్సరానికి 30వేల వంతున గృహవసతిలేనివారి సంఖ్య పెరుగుతున్నదని ప్రస్తుతం రెండు లక్షల మందికి గృహవసతి లేదని ఆయన తెప్పారు

పట్టణాల చుట్టుపక్కల స్థలాలు సేకరించి పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్దిష్ట ధరలకు విక్రయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించినట్లు శ్రీ గుజ్రాల్ వివరించారు.

పత్రికల వాటాలలో ఏ ఒకరికి ఐదు శాతం మించరాదని నిషేధం

లంచెసిల చట్టం సవరణకు బిలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ)

దేశంలోని ప్రధానమైన వార్తాపత్రికలు వారా సంస్థల యాజమాన్యం కొందరి చేతులలోనే కేంద్రీకృతం కాకుండా దూరదృష్టితో అటి నిర్వహణలో కార్మికులకు అవకాశం కలిగించడానికి వీలు కల్పిస్తూ లంచెసిల చట్టానికి సమగ్రమైన సవరణ తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించినది

వారానపత్రిక, పత్రికలు పెట్టుబడి మొత్తంలో ఏ ఒక వ్యక్తి లేక వ్యక్తికి ఐదు శాతం కన్నా ఎక్కువ వాటాలు ఉండరాదని బిల్లులో పొందుపరచారు

పన్ను బకాయిల వసూలుకై ప్రత్యేక శ్రద్ధ అవసరం

ఆదాయంపన్ను శాఖ కమీషనర్ల సమావేశంలో చవాన్ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పి.టి.ఐ.)

ఆదాయం పన్ను బకాయిలను బాగా తగ్గించి వేయడానికి, బంగాదేశ్ శరణార్థుల పోషణ భారం దృష్ట్యా ప్రభుత్వపన్నుల సమీకరణదానికి పూర్తి నిశ్చయతో కృషి సాగించవలసిందిగా ఆదాయము పన్ను శాఖ కమీషనర్లను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్ నిన్న ఉద్బోధించారు

ఆదాయం పన్ను శాఖ కమీషనర్ల వార్షిక సమావేశంలో శ్రీ చవాన్ ప్రారంభోపన్యాసం చేస్తూ, వచ్చేమూడు ఆర్థిక సంవత్సరాలలోపల రూపాయల ఆదాయంపన్ను బకాయిలపట్ల పార్లమెంటు సభ్యులు ఆగ్రహం, అసంతృప్తి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు పన్ను బకాయిలను చాలావరకు తగ్గించడానికి కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ, చొరవ ప్రదర్శించాలని ఆర్థిక మంత్రి కోరారు

పట్టణాల జనాభా స్వల్పంగా పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (యు ఎన్ ఐ

1971-1971వరకు పట్టణ ప్రాంతాల జనాభా 17.69 నుండి 19.87 శాతం పెరిగినట్టు జనాభా లెక్కల కేంద్రాధికారులు తాత్కాలికంగా నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు

మొత్తం దేశజనాభా 48 కోట్లు ఉండగా పట్టణ ప్రాంత జనాభా సదికోటి 91 లక్షలు ఉన్నట్టు దానిలో తెలిపారు

పట్టణ ప్రాంతాల జనాభాలో వృద్ధి కనిపించినప్పటికీ ఇంకా 80 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలోనే జీవిస్తున్నారు

తైవాన్‌కుకూడా సంఘీభావం ఉండేట్టు ప్రతిపాదన

జనరల్ అసెంబ్లీ పరిశీలనకు

అమెరికా నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 18 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితిలో తైవాన్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కొనసాగిస్తూనే పీకింగుకు కూడా ప్రాతినిధ్యం కల్పించేందుకు వీలుగా జనరల్ అసెంబ్లీ పరిశీలనార్థం అమెరికా నిన్న ఒక ప్రతిపాదనను చేసినది

ఐక్యరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం కల్పించాలనే 18 దేశాల ప్రతిపాదనకు వ్యతిరేకంగా అమెరికా దీనిని సమర్పించినది

భారత-నేపాల్ వాణిజ్య ఒడంబడిక పరస్పర దేశాలకూ లాభకరం

విదేశ వాణిజ్యశాఖ కార్యదర్శి వ్యాఖ్య

న్యూఢిల్లీ ఆగస్టు 18 (పి టి ఐ యు ఎన్ ఐ)

భారత-నేపాల్ దేశాల మధ్య కొత్తగా కుదిరిన వాణిజ్య ఒప్పందంలో నేపాల్‌కు రవాణా విషయంలోనూ కంటైనర్ రేవులోనూ హోల్డింగ్ రేవులోనూ సదుపాయాలు నిలువకు అధిక సౌకర్యాలు కల్పించడం మొదలైనవి ఉన్నాయి

1961తో అంతమైన ఒప్పందంస్థానే నిన్నటి నుండి అమలులోకి వచ్చిన ఈ ఒప్పందం ప్రయోజనాలను నిన్న అట్మాండు న్యూఢిల్లీలో ఒకేసారి అధికారికంగా విడుదల చేశారు

విదేశీ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. లాల్ ఈ ఒప్పందంలోని ప్రధానాంశాలను నిన్నటి తేదీకి వారికి వివరిస్తూ ఇచ్చిన పత్రికా సమావేశంలో ఈ ఒప్పందం కుదిరినదని అన్నారు ఇన్నాళ్ళ నుండి ఉత్తరాలు వస్తూ వస్తున్న ప్రధానాంశాలన్నీ ఒప్పందం పరిధిలోనికి వచ్చాయని ఆయన వివరించారు

భూసంస్కరణల నిరాదరణ వల్లే బూర్జుక్రమం గోపాలన్ విమర్శ

హైదరాబాద్ ఆగస్టు 18 (పి టి ఐ)

బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని, భూసంస్కరణలు అమలు పరుస్తామంటూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చ

టెండరు నోటీసు

భద్రాచలం నార్త్ జిల్లా పాలెను ఆఫీసరువారి కార్యాలయమునకు 2000 కి గా బార్బుడ్ వెదురు ముళ్ళతీగ సప్లయి చేయుటకు 28-8-71 తేదీముందుగా టెండర్లు పంపగోరదమయినది. సదరు సరుకు భద్రాచలం ఫారెస్టు రేంజి ఆఫీసులో డెలివరీ యివ్వాలెను. టెండర్లు సీలు వేయబడిన కవర్లలో "డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు భద్రాచలం నార్త్ డివిజన్ బార్బెడ్" పంపకొనవలెను. ప్రతి టెండరుకు రూ 300-00లు ధరావతు సొమ్ముగా నియమించడమైనది.

(సం) డి.వి. చౌదరి

జిలా అటవీశాఖాధికారి,
భద్రాచలం నార్త్

వేలం ప్రకటన

1 మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కార్యాలయంలో నిలువయున్నటి పాతనమూనాల వాసిన (వస్తువుల) రద్దీకాగితం అధిక మొత్తాన్ని ఎక్కువ పాటదారుకు బహిరంగ వేలంలో అమ్మబడును పాట యాకం మెట్రిక్ టన్నులలో వుండును

2 ఈకాగితం యథాస్థితి వద్ద తీసుకొనబడును మరియు ఎక్కువ పాటదారు తమ సొంత ఖర్చుపైన యీ కార్యాలయంనుండి వేలంతర్వాత మూడురోజుల లోపు కాగితం రవాణా, తీసివేయుటకు స్వంతం ఏర్పాటు లెనికోవలెను (ఎస్.ఎస్.సి పరీక్ష సమాధాన పత్రములు) ఎట్టి పరిస్థితుల్లోను రద్దీ తీసుకొని వెళ్ళుటకు గడువు పొడిగింపు వుండదు

3 రద్దీకాగితం తూనికను ఈ కార్యాలయంవారు ఏర్పాటు చేస్తారు. పార్టీల తూనిక మిషను అనుమతించరు.

4 వేలంలో ప్రవేశించి పాట పాడుటకు పూర్వం ధరావతుపైకం క్రింద రు. 200-00/- (రెండువేల రూపాయలు) జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహబూబ్‌నగర్ వారిపేర స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మహబూబ్‌నగర్‌లో చెల్లించునట్లుగా బ్యాంకు డ్రాఫ్టు పంపవలెను వేలం పూర్తయిన రెండు రోజుల తర్వాత యీ ధరావతుపైకం తిరిగి చెల్లించబడును

5 డీలరు ప్రతిపాయింట్‌కు 3% రేటు చొప్పున అమ్మకంపన్ను చెల్లించవలెను మరియు అటిడీలరు సంవత్సర వ్యాపారం మొత్తం మూడులక్షలు అంతకు ఎక్కువ వుండేయెడల రూ పాయి కి 1/4 పైన చొప్పున. ఆంధ్రప్రదేశ్ జనరల్ అమ్మకం పన్ను 57 చట్టం 5 సెక్షన్ ప్రకారం అదనపు పన్ను చెల్లించవలెను

6. ఏకారణంవల్లనైన ఎక్కువ పాటదారు గడువు తేదీలోపు రద్దీకాగితం డెలివరీ తీసుకొని పక్షంలో తదుపరి ఎక్కువ పాటదారుకు యిచ్చివేయబడును

7. రద్దీకాగితం వేలమునకు నిర్ణయించిన తేది 21-8-71. ఉదయం 11-00 గంటలు: అభిలాషగల పార్టీలు 20-8-71 తేదీన ఆఫీసు వేళలలో రద్దీకాగితం తనిఖీ చేసుకొని, ఆఫీసు నోటీసు బోర్డులో అంటించిన వేలం నోటీసు చూచుకోవచ్చును

8 ప్రభుత్వ లాభమునకుగాను అవసరమయ్యే యెడల ఇతర నిబంధనల కూడా నియమించి వేలం నిబంధనల మార్పు చేయబడును

9. ఏ కారణంచూపక ఎక్కువపాటను విరాకరించుటకు దిగువ తెల్పినవారు హక్కు కలిగివున్నారు.

జిల్లా విద్యాధికారి
మహబూబ్‌నగర్

DIPR: 324

గుండ్లసాగర్ తదితర గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్ ఆగస్టు 18

వరంగల్ జిల్లాలోని గణపురం పంచాయతి సమితిలోని గుండ్లసాగర్, మల్లికుదిళ్ళ మధ్యనున్న గ్రామాలలో ఇరిగేషన్ పంపు శ్రీ శంకరదాడి విద్యుచ్ఛక్తి సరఫరాకు పారంభోత్సవం చేసారు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనికారణంలో ప్రయోజనకరంగా ఉండేవి లిఫ్ట్ ఇరిగేషన్ భారీ ప్రాజెక్టులేనని అన్నారు వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి అత్యంత ఉపయుక్తమైనదని రైతులు ఇతోధికంగా కనెక్షన్లు తీసికోవాలని ఆయన సూచించారు

ఈ సందర్భంలో జరిగిన సభకు వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బి జనార్దనరెడ్డి, కార్యవర్గ సహకారి అధ్యక్షుడు శ్రీ విజయపాల్ రెడ్డి ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలన్నారు శ్రీయుతులు సుదర్శనరెడ్డి తిరువతిరెడ్డి కూడా మాట్లాడారు

వరంగల్ సిటీ బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ రాఘవరెడ్డి రైతుకు ఎలక్ట్రిక్ మోటారు కొనుక్కోవడానికి రుణాలకింద 4 వేలరూపాయలు చెక్కు బహూకరించారు

జిల్లా కలెక్టరు శ్రీ మొహమ్మదలీ దేవన్నపేట చింతగట్టు గ్రామాలమధ్య రోడ్డు వేసికి ప్రారంభోత్సవం చేశారు రెండున్నర కిలోమీటర్ల మట్టి రోడుకు 28000 వ్యయం చేసారు ఉనికిపట్ల రోడ్డు నిలిచికూడా ఆయన ప్రారంభించారు రోడు మరమ్మతులుకూడా ప్రారంభించారు

ఎకరంభూమికి 36 వేల నష్ట పరిహారానికి దావా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

వరంగల్ జిల్లా పర్కాల గ్రామంలో వారం హాట్ మార్కెట్టుకోసం 1941లో సేకరించిన భూమికోసం, దాని యజమాని కోర్టులో 36,800 రూపాయల నష్టపరిహారం కోసం ఇప్పుడు దావా వేశారు. పట్టణ పంచాయితీ భవనానికు వేలం వేయించాలని కూడా ఆయన కోర్టువారిని కోరారు

ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ నేడు విధానసభలో శ్రీ తోటరామస్వామి ఈ సంగతి చెప్పారు

1941 డిసెంబరు 14న ఒక ఎకరం ఇరవై సెంట్ భూమిని సేకరించడానికి ప్రభుత్వం ఉత్తరువు చేసినది 1942 సెప్టెంబరు 6న కరీంనగర్ జిల్లా కలెక్టరు దీనికి 172 రూపాయల ఎనిమిదణాలు (ఉస్మానియా సిక్కా) నష్ట పరిహారం మంజూరు చేశారు 1944 అక్టోబరు 24న ప్రభుత్వ స్థానికపరిపాలనాశాఖ పిల్లింపును మంజూరు చేసినది అకౌంట్సు శాఖ డైరెక్టరు జనరల్‌కు కూడా డబ్బును చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది

అయితే చెల్లింపునకు సంబంధించిన రికార్డులు లభ్యంకాలేదని అవసరమైన సమాచారం సేకరణకు యత్నాలు జరుగుతున్నాయని శ్రీ రామస్వామి చెప్పారు

ఆలస్యం జరగితే పంచాయతీ భవనాల వేలం జరిగే ప్రమాదంఉన్నదని జన సంఘం సభ్యుడు శ్రీ జంగారెడ్డిఆందోళన వ్యక్తంచేయగా సమాచారాన్ని సేకరించి వచ్చే బుధవారంనాడు సమర్పించాలని స్పీకర్ శ్రీ నుబ్బారెడ్డి మంత్రిని ఆదేశించారు.

బంగ్లా సమస్యపై సమితి జోక్యానికి పాకిస్తాన్ యత్నాలు విఫలం

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 18 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ సమస్యను భారత పాకిస్తాన్ సంబంధ వివాదంగా చిత్రించి ఐక్యరాజ్యసమితి, దానియం తాంగమూతోక్యం చేసుకునేట్టు చూడడానికి పాకిస్తాన్ జరిపిన యత్నాలు విఫలమైనట్టు కనిపిస్తున్నాయి

రాజీసాధన యత్నాలకుగాను భారత, పాకిస్తాన్‌లకు అనధికారికంగా భద్రతా మండలి ఒకప్రతినిధిని పంపాలనియాహ్యా ఖాన్ ప్రభుత్వం గతవారం ఒకసూచన చేసినది అంటే బంగ్లాదేశ్ సమస్యను భారత పాకిస్తాన్ సంబంధ వివాదంగా పరిగణించి, అధికారికంగా ఎత్తిచూపకానీ నిర్ణయం కానీ లేకుండానే ఒకరకంగా మధ్యవర్తి పలికి భద్రతామండలి వ్యవహరించాలనేది యాహ్యాఖాన్ ఉద్దేశ్యమైనట్టు కనిపిస్తున్నది భద్రతామండలి అధ్యక్షుడు విన్సు ఆ సూచనపై అనధికారికంగా సభ్యత్వ దేశాలతో సంప్రదింపులకు పూనుకున్నారు అయితే రష్యా అనుసరించిన చర్చలలో నేపాల్లోనడానికి నిరాకరించడంవల్ల ఆ యత్నాలు ఇక ముందుకు సాగలేదు

వీధులలో తిరుగకుండా కుష్ఠురోగుల నిరోధానికి చర్యలు

విధానసభలో పలువురు సభ్యుల అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 18

జనసామాన్యం నుండి కుష్ఠు వ్యాధి పీడితులను వేరే ఉంచాలని నేడు పలువురు ప్రతిపక్ష సభ్యులు విధానసభలో సూచించారు

వీధులలో బిక్షకులుగా ఉన్న కుష్ఠు వ్యాధి గ్రస్తులు అధికంగా ప్రోగవుతున్నారని ప్రభుత్వం వారిని నిరోధించడానికి తగిన చర్యలను తీసికొనడం లేదని పబ్లిక్ ఆరోగ్యం ఈ విధంగా దెబ్బతినే అవకాశం ఉన్నదని డాక్టర్ టి. ఎస్ మూర్తి అన్నారు

కుష్ఠు రోగులకై ప్రత్యేకంగా తెరచిన కేంద్రాలు అన్నిటిలో తగినంత మంది కుష్ఠు వ్యాధి గ్రస్తులు లేక పోవడం వీధులలో అధిక సంఖ్యలో కన్పిస్తుండటం విపరీతంగా ఉన్నదని అన్నదాత మాధవరావు అన్నారు

వైద్య ఆరోగ్య శాఖల మంత్రి ఇబ్రహీంఅలీ అన్సారీ కుష్ఠు రోగులు వీధులలో తిరుగకుండా నిరోధించడానికి తాము ఏమీచేయజాలమన్నారు భిక్షాటన నిర్మూలన చట్టాన్ని ఖచ్చితంగా అమలు పరచడంవల్ల కుష్ఠు వ్యాధి గ్రస్తులు వీధులలో తిరుగకుండా చేయవచ్చని ఆయన అన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తుల కొరకు పెక్కు సంస్థలు పనిచేస్తున్నాయని, 10 కుష్ఠు వ్యాధి నిరోధక యూనిట్లు 14 కుష్ఠువ్యాధి గ్రస్తుల సహాయక కేంద్రాలు, 192 నర్సింగ్, విద్యా చికిత్సా కేంద్రాలు, 25 స్వచ్ఛంద సంస్థలు కుష్ఠు వ్యాధిగ్రస్తుల చికిత్సా కేంద్రాలను నిర్వహించుచున్నాయని మరొక 18 కేంద్రాలుకూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో పనిచేస్తున్నాయని వైద్య ఆరోగ్య శాఖలమంత్రి వివరించారు

డిసెంబర్‌లోగా మిగులు భూముల స్వాధీనం

విధాన పరిషత్‌లో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 18

వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితి చట్టాన్ని అనుసరించి మిగులు భూములను 1971 డిసెంబర్‌లోగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఈ చట్టాన్ని అనుసరించి పూర్వంఇచ్చినమినహాయింపులను రద్దు చేయడంవల్ల మిగులుగా తేలే భూములను వచ్చే సంవత్సరంజూన్‌వరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర విధాన పరిషత్‌లో తెలిపారు

వ్యవసాయభూముల గరిష్ఠ పరిమితి సవరణ బిలును విధాన పరిషత్‌లో ముఖ్యమంత్రి పసుపెన్నూ స్వాధీనం చేసుకొనే మిగులు భూములకు నష్టపరిహారం చెల్లించ దానికి పరమాన సంవత్సరం బడ్జెట్‌లో తగిన నిధులను ఏటే కేటాయించడం జరిగిన దని మిగులు భూములను వ్యవసాయ కూలీలు, షెడ్యూల్డుకులాలు తెగలు ఇతర వెనుకబడినవర్గాల వారికి ప్రభుత్వంపంచగలదని వివరించారు.

విధానపరిషత్ ఈ బిల్లునుఆమోదించినది విధానపరిషత్ తిరిగి ఆగస్టు 30వ తేదీ ఉదయం పదిగంటలకు సమావేశమవుతుంది

బంగానిధికి అమెరికా అందించిన సహాయం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 18 (రాయిటర్)

బంగ్లాదేశ్ శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి ఏర్పాటుచేసిన సహాయక నిధికి మరో 36 లక్షల డాలర్లు (2 కోట్ల 62 లక్షల రూపాయలు) విరాళంగా ఇవ్వగలమని సమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్‌కు అమెరికా హామీ ఇచ్చినట్టు అధికార్వర్గాలద్వారా తెలుస్తున్నది

ఈ నిధికి అమెరికా గతవారం పది లక్షడాలర్లు (75 లక్షల రూపాయల) విరాళం ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే

వర్ణన ప్రధానమైనకావ్యం పారిజాతాపహరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

యువభారతివారి "కావ్యలహరి" కార్యక్రమంలో మూడవదిగానందితిమ్మనార్యుని "పారిజాతాపహరణం"పై డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ఉపన్యాసం ఆగస్టు 16వ తేదీ సాయంత్రం ఆంధ్రసారస్వత పరిషత్ ఆవరణలో జరిగినది సభకు డాక్టర్ సి నారాయణరెడ్డి అధ్యక్షతవహించారు న్యాయమూర్తి శ్రీ అప్పల సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరైనారు

డాక్టర్ దివాకర్ల తమ ఉపన్యాసంలో ప్రబంధాలలో కెల్లా పారిజాతాపహరణ మంతటి మధురమైనది మరొకటిలేదని అన్నారు. ఇందులో కథనల్పం ఇది వర్ణనా ప్రధానకావ్యం. మూడాశ్వాసాలలో వర్ణనలేఉన్నాయి

సాధారణంగా ప్రబంధాలు నగరవర్ణనతో ప్రారంభంఅవుతాయి కానితిమ్మన దీనిని దారకాపురి వరనతోకాకుండా నేరుగా కథతో ప్రారంభించారు దీనికి బహుశా అయి అరణపు కవికావడం తిరుమలదేవికి, రాయలవారికి మధ్య ఎబాటును తొలగించడం శ్యాంకల ప్రయోజనంగా పెట్టుకోవడం కారణంకావచ్చు

వసువైశ్యత దృష్టితోచూచి నప్పుడు పారిజాతాపహరణంతో కథ ముగిసే బాగుండేదని. పుణ్యకథవాన్ని సంగ్రహిస్తే బాగుండేదని అన్నారు

దీనిలో సత్యభావ లక్షణాలన్ని వర్ణించారని అలాగే చందని వర్ణన మధ్యాహ్న వర్ణనకూడా అద్భుతంగా భావనాశక్తితో కూడ ఉన్నాయని అన్నారు.

ఇది శృంగార ప్రధాన కావ్యమని యదార్థమైనకూడా మృదువైన పదాలతో వర్ణించారని చెప్పారు నాయిక చంద్రుని మన్మథుని కాకుండా కృష్ణుడిని మాత్రమే ఉపాలంభించడం సమంజసంగా ఉన్నదన్నారు. అలాగే వాత్సల్య భక్తి వర్ణన, హాస్య వర్ణన కూడా.

శైలిబాలా మృదుమధురంగా ఉన్నది కవిసాభిప్రాయమెనపద ప్రయోగంచేశారు వ్యంగ్య గర్భితములైన విశేషణాలువేశారు కవి. చమత్కారం కూడా ఉన్నాయి.

అయితే సామాన్యులు భావించినట్టు దీనిలో సత్యభామకు గర్వభంగం జరిగినట్టు తోచదని నారదునికై గర్వభంగమైనదని శ్రీ దివాకర్ల అభిప్రాయపడ్డారు

శ్రీ నారాయణరెడ్డి తమ వ్యవసంగంలో ఈ సభలకు ఇంత పెద్ద సంఖ్యలో జనం రావడానికి తమకు మూడు కారణాలు తోస్తున్నాయని అన్నారు ఒకటి అవధానిగారి బహుధార పరిహిమ రెండు ప్రాచీన కావ్యాలపట్ల చల్లబడిన ఆసక్తి మూడు యువభారతి కార్యనిర్వహణశక్తి అని అన్నారు. శ్రీ సాంబశివరావు తామముఖ్యఅతిథిగా అంచే వినే వారిలో వేదికపై కూర్చుని వినేముఖ్యుడుగా వచ్చామని అన్నారు

వెనుకబడిన 57 జిల్లాల్లో పరిశ్రమలఅభివృద్ధికై 75కోట్లు

న్యూఢిల్లీ ఆగస్టు 18 (యు ఎన్.ఐ)

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆర్థిక అసమానత్వాలను తొలగించే ప్రయత్నంగా పారిశ్రామిక పెట్టుబడి సంస్థ దేశంలో వెనుకబడి ఉన్న 57 జిల్లాలలో 102 పారిశ్రామిక సంస్థల నిర్వహణకై 74 కోట్ల 77 లక్షలు గత జూన్ నెల వరకూ మంజూరు చేసింది

ఒ కోటిరూపాయల పెట్టుబడికి మించని పారిశ్రామికులకు మాత్రమే ఈ విధమైన ఆర్థికసహాయం లభిస్తుంది.

ఈనెల 20న రాష్ట్ర దేవాలయాలలో శతఘటాభిషేకం

అనావృష్టి నివారణకై దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్రంలో నేడు ఏర్పడిన అనావృష్టి నివారణకు రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఈనెల 20వ, తేదీ శుక్రవారం అఖండ నామసంకీర్తన, వరుణ శాంతిహోమం, శతఘటాభిషేకాలు జరుపాలని, దేశకళ్యాణానికి ఉపకరించే ఈ పవిత్రకార్యక్రమంలో ధార్మికులైన వజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటి కమిషనర్ శ్రీ ఆనందరావు మొదలియార్ నేడొక పత్రికాప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నిన్న రాష్ట్రదేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహించవలసిన కార్యక్రమంనిర్ణయించేందుకై దేవస్థానవాణి పక్షపత్రిక సంపాదకులు శ్రీ టి వి. నర్సింహాచార్యులు, నర్సింహులపేట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త లసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్ మనోహర్‌రెడ్డి, స్థానికదేవాలయాల ఇన్‌స్పెక్టర్లు, కోర్వి మల్లికార్జున స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్న గోష్ఠిలో ప్రసంగిస్తు ఆయన పై విజ్ఞప్తి చేశారు

ఈ నెల 20న నిర్వహించవలసిన కార్యక్రమాన్ని తమ ఆధీనం లోగల అన్ని దేవాలయాలలోనూ కొనసాగించుటకై జిల్లా అధికారులకు ఆయన ఆదేశాలు అందచేశారు.

ఈ కార్యక్రమాలకు నగర, గ్రామ ప్రముఖులను ప్రజలను అత్యధిక సంఖ్యలో ఆహ్వానించాలని వారి సమక్షంలో కార్యక్రమాలన్ని జరుపాలని అన్ని దేవాలయాల ధర్మకర్తలకు ప్రముఖులకు, ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉథాంట్‌కు పాక్ ఆక్షేపణ

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 18 (రాయిటర్)

షేక్ ముజిబుర్ రహమాన్‌పై విచారణ జరపడంవల్ల అంతర్జాతీయ రంగములో పరిణామాలు సంభవించవచ్చని ప్రకటించడంద్వారా ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తన అధికార పరిధిని అతిక్రమించారని పాకిస్తాన్ ఆరోపించినది.

భారతదేశం వెళ్ళిన బంగ్లాదేశ్ శరణార్థులు తిరిగి స్వదేశం వంపేట్లు చేయడానికి ఉథాంట్ చేసిన పలుసూచనలు ఆమోదించామనీ, అయితే దానివల్ల పాక్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవచ్చునని భావించడం పొరపాటని ఐక్యరాజ్యసమితిలోని పాకిస్తాన్ ప్రతినిధి ఆక్షేపణ తెలిపారు

జగిత్యాల సమితిలో అభివృద్ధి పనులకై నిధులు మంజూరు

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, ఆగస్టు 18

జగిత్యాల పంచాయతీకి చెందిన స్థాయీ సంఘాల సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. జనార్దన్‌రావు అధ్యక్షతన జరిగింది బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ ఎమ్. విశ్వనాథరావు సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయదారులకు ఉచితంగా పంపిణీ చేయదానికి కూరగాయల విత్తనాల కొనుగోలుకుగాను ఐదువందల రూపాయలు, పశువైద్యశాలకు అవసరమైన మందులు కొనుగోలుకుగాను 9800 రూపాయలు వ్యవసాయాభివృద్ధికి 10 వేల రూపాయలు, రహదార్లు భవనాల నిర్మాణానికై 6200 రూపాయలు, పశుగణాభివృద్ధికై 872 రూపాయలు మొదటి, ఏడవస్థాయి సంఘాలు మంజూరు చేసాయి.

ప్రకటన

ఒక వయస్సుగల పెద్దగీ ఆల్సేషన్ జర్మన్ షెపర్డ్ కుక్కను అడదిసూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు బాంబు స్క్వాడ్ కార్యాలయంలో 28-8-71 తేదీ ఉదయం 11-00 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడును అభిలాషగల పార్టీలు కుక్కను పోషిస్తున్న డాగ్ స్క్వాడ్ కెన్నెల్స్ ఆఫీసుపేటలో పనిరోజుల్లో ఉదయం 9-00 నుండి 12-00 గంటల మధ్య తనిఖీ చేసుకోవచ్చును

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
బాంబు స్క్వాడ్
హైదరాబాద్

DIPR: 320

దక్షిణమధ్య రైల్వే ప్రకటన

సికిందరాబాద్ డివిజన్‌లో వికారాబాద్ మహమ్మదాబాద్ బీదర్ చెర్లపల్లి స్టేషన్లలో బుక్‌స్టాల్ తెరచుటకు అర్హులైన, అభిలాషగల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి సంబంధిత డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) డివిజన్ మధ్య రైల్వేవారికి సీల్డు కవరులో వుంచి పైన వికారాబాద్, మహమ్మదాబాద్ బీదర్ చెర్లపల్లిలో బుక్‌స్టాల్స్‌కు కంటాక్టు అని పేర్కొని 31-8-71 తేదీలోపు పంపవలెను గడువు తేదీ తర్వాత వచ్చే దరఖాస్తులు అంగీకరించరు దరఖాస్తుదార్లు పూర్తిపేరు. చిరునామా అనుభవం వారాంతిక - ఏజన్సీల ప్రస్తుతపు స్థితి వుండేయెడల ఇతర వివరాలతో పాటికి సంబంధించిన రూఢీపరచు తాఖీదు పంపవలెను కోరేయెడల ఒరిజినల్స్ చూపించవలెను.

డివిజనల్ కమర్షియల్
సూపరింటెండెంట్
సికిందరాబాద్

PUB 212/71-72

150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా? లేక పోతే బాలా అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించండి. బలహీనతకు కారణాలు బలహీనతకు సిక్కిచ్చి మైన చికిత్సచేయబడును 150 సంవత్సరాలనుంచి దేదృమనేది వారిఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని చెబుతుకుడు అయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును, కొత్త శక్తిని, బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్స గోప్యముగా ఉంచబడును మందులు యంత్రాలతో చికిత్సచేయబడును వెంటనే గుణమిచ్చును సంప్రతించు వేళలు ఉదయం 8-00 నుంచి 1-00వరకు, 5-00 నుంచి 8-00 వరకు, ఫోన్: నెంబర్ 35401

మోడరన్ డిస్పెన్సరీ
వెంకటేశ్వరాటాకీస్‌వద్ద వస్త్రుఫోరు
నారాయణగూడ చౌరస్తా, హైదరాబాద్

డిస్ట్రిబ్యూటర్లు కావలెను

దిగువతెల్పిన వస్తువుల మార్కెట్‌కు ఇండియాఅంతటా ప్రతిజిల్లాకు

మార్కు చేయబడింది

* లోడెడ్ టి పాలీథిలిన్ పైపులు 8'' డయావరకు

మరియు

* హైడెన్సిటి పాలీథిలిన్ పైపులు 8'' డయావరకు
* రిగిడ్ పి. వి. సి పైపులు 8'' డయా
* పి. వి. సి. ఎగ్రోడెలివరీ హోస్
* పి. వి. సి. ఫిలిమ్

తగిన అన్ని పైపు ఫిట్టింగులలో

అభిలాషగల పార్టీలు బ్యాంకు వివరం, పూర్వానుభవం, ముఖ్యంగా ప్రభుత్వ శాఖలకు పెద్ద ఇండెంటు సరఫరాలు చేయుటకుగాను సంప్రదించవలెను త్వరం మొత్తం ఉత్పత్తియింపు సూచిస్తూ దరఖాస్తులు బాక్సు నం 24 కేతాన్ ఆంధ్రభూమికి పంపవలెను

మీరు పిత్తనాలు చల్లుతారు, పంట పండిస్తారు, కోసి తెచ్చుకుంటారు... ఇదంతా ఎలుకలకు పెట్టటానికా?

మీ ఫలసాయంతో ఎలుకలను బలిపిస్తారా? ఏసిసి సిమెంట్ కొట్లలో భద్రపరచుకోండి. అవి కీటకాలు, ఎలుకలు మరియు అగ్నిప్రమాదాల నుండి ఎంతో సురక్షితమైనవి. పైగా సిమెంటు కొట్లు నీరు చొరరానివి కూడాను.

ఏసిసి సిమెంటుతో చక్కని నిల్వచేసే వసతులను నిర్మించుకోండి.

మీ సిమెంటు అవసరాలకు దగ్గరలో ఉన్న ఏసిసి సిమెంట్ స్టాకిస్టుతో గాని లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదునుగాని సంప్రదించండి.

ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు నుంచి ఉచిత సాంకేతిక సహాయం లభిస్తుంది.

ACC
రైతు మిత్రులు

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హాయిగా, సుఖంగా సైకిల్ త్రొక్కడానికి...

TI మరియు హెర్క్యులిస్

సైకిల్ చైనులు



మెత్తగా సాగిపోయే సైకిల్ ప్రయాణానికి, దీర్ఘకాలం మన్నికకు కావలసిన సైకిల్ చైనుగురించి మీ మెకానిక్కును అడగండి. అతను మీకు టిఐ లేక హెర్క్యులిస్ చైనులను సిఫార్సు చేస్తాడు.

1890 నుంచి ప్రపంచ ఖ్యాతి గాంచిన డయమండ్ చైన్ కంపెనీ, యు.ఎస్.ఏ. వారి సాంకేతిక సహకృషితో, ఈ మేలురకమయిన టిఐ చైనులు తయారుచేయబడ్డాయి.

మేలురకమయిన ఉక్కుతో తయారయి, ప్రసిద్ధిచెందిన రెండు రకాల హెర్క్యులిస్ చైనులు, మీకు సుఖంగా సైకిల్ త్రొక్కడానికి ఉపయోగిస్తాయి.

సాటిలేని వేగాన్ని, సుఖమైన ప్రయాణాన్ని ఇచ్చేవి టిఐ మరియు హెర్క్యులిస్ చైనులు మాత్రమే!

రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు ఆఫ్ టి.ఐ. ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు తయారుచేయువారు: టిఐ డయమండ్ చైన్ లిమిటెడ్, మద్రాసు

HERCULES®
రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు ఆఫ్ హెర్క్యులిస్ సైకిల్ మోటారు కంపెనీ లిమిటెడ్, యు.కె.
రిజిస్టర్డ్ యూసర్స్: టి.ఐ. ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు
టిఐ డయమండ్ చైన్ లిమిటెడ్ వారిచే తయారుచేయబడ్డది. (ఇండియా లైసెన్స్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

నెం॥ టి. యస్. ఐ. 19/1971-72, పబ్లిక్‌వర్క్సు కార్యాలయము.
ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాదు-4. ఆం ప్ర.

సీలువేసిన టెండర్లు, రిజిస్టరుచేయబడిన కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల(firms of Repute) నుండి నూపరింటెండింగ్ ఇంజనీరు, ఐ. సర్కిల్‌చే సాయంత్రము 5-00 గంటలలోపు ఈ క్రింద యివ్వబడిన తేదీన చేరేటందుకు ఆహ్వానింపబడినది

టెండర్లు అదేదినము సాయంత్రము 5-30 గంటలకు తెరువబడును కంట్రాక్టర్లచే నియమింపబడిన ఏజెంట్లు రావచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	పని పూర్తి కాలము	ధరావతు రొక్కం	టెండరు పత్రముల విలువ	టెండరు స్వీకరించే తేదీ	టెండరు పత్రములు అమ్మకపు తేదీలు	టెండరు పత్రములు విలువతో దరఖాస్తు స్వీకరించే తేదీ	Remarks
1	2	3	4	5	6	7	8	9	10
1	పెద్ద చెరువు చింతలపాలెం మరమ్మత్ మిరియాల గూడెం తా॥ నల్లగొండ జిల్లా	ఇ-2	18 నెలలు	రూ. 4,400/-	25-75	8-9-71	30-8-71 నుండి 1-9-71	25-8-71	

1. టెండరు పైన ఇవ్వబడిన కాలములో ఆఫీసు పనిచేయు దినములలో నూపరింటెండింగ్ ఇంజనీరు టి ఐ పి. సర్కిల్ హైదరాబాద్‌నుండి తీసుకొనవచ్చును.
2. టెండరు యివ్వని పరిస్థితిలోకూడ టెండరు విలువలు తిరిగి ఇవ్వబడదు.
3. టెండరు పత్రముల విలువ Executive Engineer, I.B. నల్లగొండగారికి చెందునట్లుగా State Bank of Hyderabad కార్యాలయములో "U-Remittances—III—O.R.—Item adjustable by P.W.D.—cost c. Tender schedule కట్టవలయును.

నూపరింటెండింగ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి.
తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టుసర్కిల్, హైదరాబాద్-4 ఆం.ప్ర.

16వ సంయుక్త వారం

జెమిని సమర్పించు మధు మువీస్ వారి

కళ్యాణ మంటపం"

కాంచన, శోభన్‌బాబు

దీపక్ హైదరాబాద్ — సెలెక్ట్ బొలారం

ఆట సమయాలు: 3-00, 6-15 9-30

నేడే చూడండి

బంగారు కుటుంబం



అంజలి. గుమ్మడి. కృష్ణ. రాజశ్రీ. విజయనిర్మల, రామకృష్ణ

రోజూ 3 ఆటలు: 3-00, 6-30, 9-30

సాగర్ హైదరాబాద్ — శ్యామ్ హైదరాబాద్

సంగమ్ హైదరాబాద్ — అలంకార్ నికిందరాబాద్

నవీన్-వరంగల్

—శ్రీ శారద విలిమ్స్ రిలీజ్

ప్రభుత్వ నిర్ణయాలలో జాప్యం నివారణ

ఉపసంఘం నివేదిక త్వరలో రాగలదని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

అధికార స్థాయిలో నిర్ణయాలు తీసుకోవడంలో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించడానికి ఇటీవల కలెక్టర్ల సమావేశం నియమించిన ఉపసంఘం నివేదిక త్వరలోనే అందగలదని నేడు విధాన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

శ్రీ ఉన్నితన్ నాయకత్వాన ఒకటి, శ్రీ నూకల రామచంద్రారెడ్డి నాయకత్వాన మరొకటి ఇదివరకే రెండు ఉప సంఘాలు పరిపాలనా సంస్కరణల విషయమై నివేదికలు సమర్పించినందున కొత్తగా పరిపాలనా సంస్కరణల కమిటీని నియమించే ప్రతిపాదనలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

ఈరెండు కమిటీల సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కొన్నింటిని అమలుకూడా చేసినదని చెప్పారు డైరెక్టరేట్లను, సెక్రెటేరియట్లను విలీనం చెయ్యాలన్న సిఫార్సును వ్యతిరేకించగా, సాంఘిక సంక్షేమశాఖ సివిల్ సప్లయి శాఖలలో, సమాచార పౌరసంబంధ శాఖలలో దీనిని అమలు జరిపి, మొదటి రెండుశాఖల డైరెక్టర్లను వదవిరీత్యా ఉద్యోగుల్ సెక్రెటరీలుగాను. చివరిశాఖ డైరెక్టరును వదవిరీత్యా జాయింట్ సెక్రెటరీగాను నియమించినట్లు ప్రకటించారు.

రెవిన్యూబోర్డు రద్దు ప్రతిపాదనను ప్రస్తావించి గత మూడు దశాబ్దాలుగా ఈ కోర్కె వినవస్తున్నదని, బోర్డును రద్దుచేసి డివిజనల్ కమిషనర్లను నియమించిన రాష్ట్రాలలోకూడా కొత్త ఏర్పాట్లు తృప్తికరంగా ఉన్నట్లు లేదని ముఖ్యమంత్రి అన్నారు ఈ విషయమై జరిగిన చర్చలో సర్వశ్రీ ఏ ఈశ్వరరెడ్డి అన్నదాత మాధవరావు. జంగారెడ్డి వావిలాల గోపాలకృష్ణయ్య పూల సుబ్బయ్య మొదలగువారు పాల్గొన్నారు

సాంఘిక న్యాయానికై కృషిచేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18

ధనికులు బీదలమధ్య గల వ్యత్యాసాలను తగ్గించి సాంఘిక న్యాయాన్ని చేకూర్చడానికి అంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి కోరారు.

వాగార్థునసాగర్‌కు నలుబది మైళ్ళ దూరంలోకల కుర్మపల్లిలో నిన్న ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి కులాలు మతాలు ప్రాంతాలు అనే దృష్టితో ఆలోచించరాదని రాజకీయపార్టీలు గ్రూపుల ఆలోచన దారిలో పోతుబద్ధంగా మారాలని ఆయన అన్నారు.

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

మెట్‌పల్లి, ఆగస్టు 18

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ కార్యవర్గానికి ఇటీవల నమితి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ లక్ష్మారెడ్డి ఈక్రింది వారిని నియమించారు

అధ్యక్షుడు: శ్రీ దొంతుల శంకరయ్య గుప్త, ఉపాధ్యక్షుడు: శ్రీ కరిపె గంగారాం, కార్యదర్శి: శ్రీ కె గంగాధర్, సహాయకార్యదర్శి: శ్రీ బాల్లోట నర్సయ్య కోశాధికారి: శ్రీ ఇమామ్‌ఖాన్‌సాబ్

సభ్యులు: శ్రీయుతులు షేక్‌బందిసాబ్, గంగుల సాయన్న, రేగుంట నారాయణ, కె లక్ష్మయ్య, అమ్ముల యల్లయ్య, బర్ల శివుడు

22-8-71 తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు

షాపూర్‌వాడి: ఆదర్శనగర్

గొప్ప ఆఖరు వేలం

బంగ్లా నెం: 6-9-92/1/1 కి ఆనుకొని వున్నట్టి సుమారు: 660 చ గజముల ప్లాటు ఒకేలాటుగా కాని లేదా 2 భాగాలుగా కాని వేలంలో అమ్మబడును

ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్ రిజిస్టర్డ్

మ్యూప్యారడైజ్ లోపల మొజంజాహి మార్కెట్

ఫోన్; 61891

(Khan & Sons)

ప్రైవేట్ రవాణాకు ప్రకటన

మూడు నెలల కాలానికి ఉదయం నరపరాకు మాత్రమే రెండు మార్గాలలో జంట నగరాలలో పాంపంవిణీ, రవాణాకు ప్రైవేట్ రవాణా ఆపరేటర్ల నుండి సీల్ కొటేషన్లు కోరుచున్నారు నడపే కి మీటర్‌కు రెటు పేర్కొనవలెను కొటేషన్లు తీసుకొని, తెరచే అఖరు రోజు 20-8-1971 మధ్యాహ్నం 2-00 గంటలు ఇతర వివరాలు అసిస్టెంట్ పాల నరపరాధికారి సెంట్రల్ డైరీ, లాలాపేట నుండి పొందవచ్చును. గెలుపొందిన పాటదారు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద ఎతి వాహనానికి రు: 500/- చెల్లించి వెంటనే ఎగ్రిమెంటు వాసి యివ్వవలెను.

డాక్టరు: ఎమ్ పూర్ణచంద్రరావు

ప్లాంట్ మేనేజర్

సెంట్రల్ డైరీ, లాలాపేట.

సికిందరాబాద్-17

Prabhat

నేడు ఉదయం 11-30 ఆట

మంచి మనసులు

ఏ నాగేశ్వరరావు సావిత్రి, ఎస్ వి రంగారావు పూర్ణకాంతం, గుమ్మడి. శాంతి, జానకి: నాగభూషణం

నేడే చూడండి

వాసంతి సమర్పించు శ్రీకృష్ణాలయా

భలేపాప

దర్శకత్వం: పి.పుల్లయ్య

నిర్మాత: వాసంతి B.A

శ్రీధర్

బసంత్ హైదరాబాద్

రోజూ 2-30, 6-30, 9-30.

లక్ష్మి-వరంగల్

నటరాజ్ మహబూబ్‌నగర్ — అంబే ఖమ్మం

అప్పరలో నేడే ప్రారంభం

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్

సతీ అనసూయ

శారద. జమున శోభన్‌బాబు, రాజ్‌బాబు

జ్యోతిలక్ష్మి

ఆటలు: 2-30, 6-15, 9-30

10వ సంయుక్త వారం

విశ్వభారతి ప్రొడక్షన్స్

శ్రీమంతుడు

వెంకటేశ్వర హైదరాబాద్

రోజూ 2-30, 6-00 9-30.

రామా-వరంగల్

11వ సంయుక్త వారం!

నుందర్‌లాల్ సహానమర్పించు విజయలక్ష్మి పిక్చర్స్

ప్యార్ కి కహాని

సంగీతం: ఆర్. డి. బర్మన్

తనూజ. అమితాబ్‌బచన్. వరిదా జలాల్ అనిల్ ధావన్ పేమ్‌లో, పా

రామకృష్ణ-35 ఎం.ఎం. ఎయిర్ కండిషన్డు

రోజూ 3 ఆటలు 3-00 6-15 9-30

సుదర్శన్-(ఎయిర్‌కూల్డ్) (హైదరాబాద్)

నేడే చూడండి

ఉదయం 11-30 గం.

"భువనసుందరి కథ"

తా: ఎన్ టి రామారావు కృష్ణకుమారి ఉదయ కుమార్ రాజ్‌బాబు.

శ్రీలకు ప్రత్యేక క్లాసు కలదు 50 పైసలు

అప్సర

లాల్‌దర్వాజ హైదరాబాద్

నేడే చూడండి

ఉదయం 11-30 గం.

'సవతి కొడుకు'

తా: ఎన్ టి రామారావు. జానకి,రేలంగి

టెండర్ కమ్ వేలం అమ్మకం

(1) హైదరాబాద్‌లో డాడ్జిఫార్గో, (2) జెడ్‌ఫోర్డ్, (3) పార్కిన్స్ వంద కొత్త విడిభాగాలు మరియు: హైదరాబాద్, విజయవాడలో స్క్రాప్ వాహనాలు. స్క్రాప్ వస్తువులు

ఆంధ్రప్రదేశ్ సెంట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉత్తర్వు ప్రకారం.

1971 సెప్టెంబర్ 2, 3 తేదీలలో హైదరాబాద్ ముషీరాబాద్‌లో ఉదయం 10-00 గంటలు:

మరియు

విజయవాడ, విద్యాధరపురంలో 1971 సెప్టెంబర్ 7, 8 తేదీలు ఉదయం 10-00 గంటలు.

అమ్మకానికి రెండు రోజుల ముందు తనిఖీ

టెండర్ ఫారాలకు: ఏ ఎస్ ఒ డి., ఏ. పి. ఎస్ ఆర్. టి సి. ముషీరాబాద్ హైదరాబాద్ వారిని సంప్రదించవలెను

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్,

దివాన్ దేవిడి: హైదరాబాద్-2. (ఆం ప్ర) ఫోన్: 44111.

(ARTEX)

టెండర్ నోటీసు

సి. ఐ. స్పెషల్స్ సరఫరా. డెలివరీకి సీల్డ్ టెండర్లు 31-8-71 తేదీ పొయంత్రం 4-00 గంటలవరకు తీసుకొని, వీలయ్యే యెడల అదేరోజు పొయంత్రం 4-00 గంటలకు తెరువబడును దరావతుపైన ఎమ్ సి హెచ్ సికిందరాబాద్ డివిజన్ ప్రొజెక్టరీలో 30-8-71 తేదీ మధ్యాహ్నం 12-30 వరకు చెల్లించవలెను

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు నగదు రసీదులను ఇతరవరిచిన దరఖాస్తు 24-8-71 మధ్యాహ్నం 1-00 గంట వరకు స్వీకరించబడును.

టెండర్ షెడ్యూల్స్ 25-8-71 నుండి మధ్యాహ్నం 3-00 నుండి 5-00 గంటల మధ్య దిగువ తెల్పిన వారి కార్యాలయంలో పొందవచ్చును

ఏ కారణం చూపక ఏ టెండరయిన లేదా అన్ని టెండర్లు అంగీకరించుట లేదా నిరాకరించుటకు కాంపిటెంట్ అధికారి హక్కుకలిగివున్నారు

వరుస నెం.	విషయం	అంచనా ఖరీదు	దరావతు మొత్తం	టెండర్ ఖరీదు	డిలివరీ సమయం
1.	సికిందరాబాద్ డివిజన్ నిటి సరఫరా వభకం మార్పునకు ఎస్/ఎస్ పెండ్స్‌తో "బి" తరగతి స్పెషల్స్; సి. ఐ. బి ఎస్.ఎస్ సరఫరా డెలివరీ	12,500/-	310/-	5-15	8 నెలలు
2.	" "	25,000/-	575/-	5-15	8 నెలలు
3.	" "	11 000/-	275/-	5-15	2 నెలలు
4.	నిటి సరఫరా వభకం మార్పుకు వుపయోగించుటకు పిగ్‌లెడ్ సరఫరా అండ్ డెలివరీ	60,000/-	1250/-	5-15	2 నెలలు
5	" "	5,000/-	125/-	5-15	1 నెం

అడిషనల్ సిటీ ఇంజనీర్

ఎమ్. సి. హెచ్ సికిందరాబాద్ డివిజన్; సికిందరాబాద్.

సృజనాత్మక నిర్మాణము

మన్నికగల్గిన, పెద్దమేడలకు కావలసిన అవసరాల నన్నింటికి సమర్థవంతంగా తీర్చగలిగేది ఈ విశిష్టచిహ్నం గల సిమెంటు సంచి మాత్రమే

అజంతా సిమెంటు

శ్రేష్ఠతకు పర్యాయ

కేసోరాం సిమెంటు

హెడ్ ఆఫీస్: వసంత నగర్ కర్నూలు జిల్లా

SHAKTI CATTLE FEED

అధికపాల ఉత్పత్తికి తగిన శక్తికి

లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్

వారి "శక్తి పశుగ్రాసము"నే వాడండి



ఖర్చు స్వల్పము-ఎక్కువ ఆదాయం

విటమినులు ఖనిజములు,ధాన్యములతో, రసాయనపద్ధతుల ప్రకారము ప్రత్యేకనివుణులతో తయారైనది

ఇది భారతదేశములో పేరుపొందినది అనేక పెద్దపెద్ద డైరీ ఫారములలో వాడుచున్నారు.

తయారు చేయువారు:-

లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్

నాచారం ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు ఏరియా హైదరాబాద్-39 ఫోన్ నెం: 71361-(4)

బ్రాంచి:-లక్ష్మి స్టార్చ్ లిమిటెడ్

సూరిభవన్. నత్యవారాయణపురం, విజయవాడ-3. ఫోన్: 7955

స్టాకిస్టు: లక్ష్మి ఏజన్సీస్ 2-1-329/18 నల్లకుంట. హైదరాబాద్-20 ఫోన్ నెం: 37672

నరుకు సరఫరా చేయుటకు ప్రతి ప్రదేశమందు స్టాకిస్టులు కావలయును

ఆకాశవాణి

శుక్రవారం 20-8-71

హైదరాబాద్-ఏ

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం, 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40నూకిముకాపరి 6-45బాల్యసంగీతం 7-02 ఆంగ్లంలో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గాంధి మార్గము సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లంలో వార్తలు 8-20 జయ సారంగపాణి: గానం 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 11-45కి ఉన్నత ప్రాథమికపాఠశాలకు (విజయవాడ నుండిరిలే) 12-00 చిత్రసీమ 12-20 హిందీపాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 వాద్యగోష్ఠి 1-30 తరుణీ మండలి శ్రీలకార్యక్రమము 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 వాతావరణ సూచన, చిత్రసీమ2-30 ప్రసారసమాప్తి

ప్రసారము 3

సా: 5-30 విజయవాడలో 5-35 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హాంతియ వార్తలు 6-10 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ ఉదయపు మాతృమేరి 6-25కి వ్యవసాయదారుల కార్యక్రమం ప్రసారం 6-30 ఇల్లూ వాకిలి 7-00 అనగ అనగ (కథానిక) పిల్లలకు 7-15 ఆంగ్లములో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 చిత్రసీమ 8-00 నడుస్తున్న చరిత్ర 8-15 జయ సారంగపాణి: గానం 8-45 హిందీలో వార్తలు (ఉదయపు మాతృమేరి) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 సంక్షిప్త శబ్ద చిత్రం (విజయవాడ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి

హైదరాబాద్-ఏ

217.4 మీ 1380 కిలో సై

ప్రసారము 1

ఉ: 5-30 వందేమాతరం, 5-40 సుప్రభాతం అల్లా తెరెనామ్ 6-00 హిందీలో వార్తలు 7-02 విరామసంగీతం 7-05 యువవాణి 8-50 ఉర్దూలో వార్తలు 9-00 వనితా దర్బారులో 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ: 2-00 వాద్య సంగీతం 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్లగానే 2-30 బహిర్దేశకేలియే 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా: 5-30 యువవాణి 5-35 హిందీలో వార్తలు 6-10 యువవాణి 7-00 హిందీలో వార్తలు 7-02 యువవాణి 7-45 హిందీలో వార్తలు 7-50 యువవాణి 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 మరాఠీ కార్యక్రమము 8-25 సుగం సంగీత్ 9-45 హిందీలో వార్తలు 9-50 పిల్లగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

వాడ్రేన్ మీ చాతీకి కలిగించిన అందమునే మీ కాళ్లకు కూడ యిస్తుంది

మీ చాతీని అందముగా చేసిన వాడ్రేన్‌తో యిప్పుడు మీ కాళ్లను అందముగా చేసే వాడ్రేన్ సరిగా సరిపోతుంది. కళ్లకు పండుగయే వివిధ వాడ్రేన్ (టెరీన్/కాటన్) సూటింగ్ రకముల నుండి మీకు నచ్చిన దానిని ఎన్నుకోండి.

జీవితమంతా సొగసుగా నడుస్తూ ముందుకు వెళ్లండి.



WADREN

బోంబే డైయింగ్

BD 2194

డిస్ట్రిబ్యూటర్లు:

కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇండియా ప్రైవేట్ లిమిటెడ్: 8 4 గోడౌన్ నంబర్, [illegible] కిషన్‌చంద్ చెల్లారామ్ ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. అబిడ్‌రోడ్ హైదరాబాద్.

ప్రత్యేక స్టాకిస్టులు:

చెల్లారామ్స్, అబిడ్‌రోడ్ హైదరాబాద్: ఫతేచంద్ అండ్ సన్స్, [illegible] హైదరాబాద్ మిలన్ టైలర్స్ హైదరాబాద్ రూప్‌కళ [illegible] సికిందరాబాద్: మురళీస్, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ ఆర్టెక్స్: [illegible] విజయవాడ న్యూటెక్ బందరుపేట 3 వ లైను, గుంటూరు-2 గీన్‌ప్యాలెస్: [illegible] గీన్‌ప్యాలెస్ మెయిన్ రోడ్ కాకినాడ ఎమ్. సూర్యనారాయణ అండ్ కంపెనీ [illegible] రాజమండ్రి